
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

మూసీ పునరుజ్జీవం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 02 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 275/ పేజీలు : 8 / వెల : రూ.5/-




## మాది మంచి ప్రభుత్వమే..
# కానీ మెతక ప్రభుత్వం కాదు

‘దీపం 2.0’ కేవలం వంటింట్లో వెలుగు కోసం మాత్రమే కాదు..

ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు తీసుకురావాలి..‘ప్రజలు మాపై భరోసాతో ఉన్నారు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా చేసి మాపై ఎంతో బాధ్యత పెట్టారు

వైకాపా చేసిన దోపిడీ కారణంగా అనేక ఇబ్బందులు తలెత్తాయి

వైకాపాను ప్రజలు తరిమికొట్టినా, కేవలం

11 సీట్లకే పరిమితమైనా వారి నోళ్లు ఆగడం లేదు

కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది..

సామాజిక మాధ్యమాల ద్వారా ఏది పడితే అది మాట్లాడుతాం అంటే మాత్రం చూస్తూ ఊరుకోం

సోషల్ మీడియాలో ఆడబిడ్డలను ఇబ్బంది పెట్టే విధంగా పోస్టులు పెడుతున్నారు

ఆడబిడ్డల భద్రత విషయంలో ఏమాత్రం తేడా వచ్చినా తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటాం

జగన్ సోదరి షర్మిల.. ‘నా ప్రాణాలకు రక్షణ కావాలి..అదనంగా సెక్యూరిటీ కల్పించాలి

ఒక బాధ్యతగల నాయకురాలిగా మీరు ఎన్ని విమర్శలైనా చేయొచ్చు. మీరు అప్పీల్ చేసుకోండి.

సీఎం దృష్టికి తీసుకెళ్లి మీకు రక్షణ కల్పించే బాధ్యత మేం తీసుకుంటాం..: డిప్యూటీ సీఎం పవన్

**జగన్నాథపురం:** ‘దీపం 2.0’ కేవలం వంటింట్లో వెలుగు కోసం మాత్రమే కాదు.. ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు తీసుకురావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్


..2వ పేజీలో

## దీపం 2.0 పథకానికి..
# శ్రీకారం..!

### స్వయంగా టీ కాచిన సీఎం చంద్రబాబు..

- సీఎం చంద్రబాబు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకానికి శ్రీకారం
- శాంతమ్మ అనే మహిళ ఇంటికి వెళ్లి గ్యాస్ సిలిండర్ పంపిణీ
- ఇంట్లో కుటుంబ సభ్యుల సంఖ్య, ఎంత మందికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఆరా
- సీఎం చంద్రబాబు అదే వీధిలో మరో ఒంటరి మహిళకు పెన్షన్ పంపిణీ..
- హెలిప్యాడ్ దగ్గర బస్సులో టీడీపీ నేతలతో ప్రత్యేకంగా సమావేశం
- తొలి ఏడాది ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి 2684 కోట్ల రూపాయలు విడుదల చేసింది
- తొలి విడత కోసం 894కోట్ల రూపాయల చెక్‌ను పెట్రోలియం సంస్థలకు అందజేశారు
- రేపు విజయనగరం జిల్లాలో రోడ్ల మరమ్మతు పనులకు శ్రీకారం చుడతారు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపం 2.0 పథకాన్ని ప్రారంభించారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురం గ్రామంలో పర్యటించిన సీఎం చంద్రబాబు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారు. శాంతమ్మ అనే మహిళ ఇంటికి వెళ్లి గ్యాస్ సిలిండర్ పంపిణీ చేశారు. అనంతరం స్వయంగా గ్యాస్ వెలిగించి టీ పెట్టారు సీఎం చంద్రబాబు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



ఇంట్లో కుటుంబ సభ్యుల సంఖ్య, ఎంత మందికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఆరా తీశారు. తర్వాత కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్ తో కలిసి టీ తాగారు. ఆ తర్వాత సీఎం చంద్రబాబు అదే వీధిలో మరో ఒంటరి మహిళకు పెన్షన్ పంపిణీ చేశారు. అంతకు ముందు.. శ్రీకాకుళం జిల్లాకు చేరుకున్న సీఎం చంద్రబాబుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఘనస్వాగతం పలికారు. హెలిప్యాడ్ దగ్గర బస్సులో టీడీపీ నేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తొలి ఏడాది ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి 2684 కోట్ల రూపాయలు విడుదల చేసింది ప్రభుత్వం. ఇందులో తొలి విడత కోసం 894కోట్ల రూపాయల చెక్‌ను పెట్రోలియం సంస్థలకు అందజేశారు. సాయంత్రం అధికారులతో ముఖాముఖిలో సమీక్ష నిర్వహిస్తారు సీఎం... ఈ రాత్రికి శ్రీకాకుళంలోనే బస చేయనున్నారు చంద్రబాబు.. రేపు విజయనగరం జిల్లాలో రోడ్ల మరమ్మతు పనులకు శ్రీకారం చుడతారు. గజపతినగరం మండలం పురిటిపెంట దగ్గర రోడ్డుపై గుంతలను పూడ్చే పనుల్లో స్వయంగా పాల్గొంటారు సీఎం. రేపు సాయంత్రం భోగాపురం ఎయిర్‌పోర్టు పనుల పురోగతిని పరిశీలించి.. అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.

## తెలంగాణ సచివాలయం భద్రత బాధ్యతలు
# స్వీకరించిన ఎస్పీఎఫ్

సచివాలయం ప్రారంభించిన తర్వాత మొదట్లో ఎస్పీఎఫ్ భద్రత నిర్వహించింది

గతేడాది ఏప్రిల్ 25న భద్రత నిర్వహణను తెలంగాణ స్పెషల్ పోలీస్ (టీజీఎస్పీ)కు అప్పగింత

ప్రభుత్వం భద్రత బాధ్యతలను టీజీఎస్పీ నుంచి తీసుకోవాలని ఎస్పీఎఫ్‌ను ఆదేశం



**హైదరాబాద్:** తెలంగాణ సచివాలయం భద్రత బాధ్యతలను తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (టీజీఎస్పీఎఫ్) స్వీకరించింది. ఎస్పీఎఫ్‌నకు చెందిన 214 మంది ఈ రోజు నుంచి సచివాలయం భద్రత బాధ్యతలు చేపట్టారు. గేట్లు, ఇతర ప్రాంతాల్లో సాయుధ గార్డు, లోపల గస్తీ వంటి బాధ్యతలను ఎస్పీఎఫ్‌నకు ప్రభుత్వం అప్పగించింది. ఎస్పీఎఫ్ కమాండెంట్ దేవీదాస్ నేతృత్వంలో భద్రత సిబ్బంది ఇవాళ సచివాలయం ఆవరణలో పూజలు నిర్వహించి బాధ్యతలను స్వీకరించారు. సచివాలయం ప్రారంభించిన తర్వాత మొదట్లో ఎస్పీఎఫ్ భద్రత నిర్వహించింది. గతేడాది ఏప్రిల్ 25న భద్రత నిర్వహణను తెలంగాణ స్పెషల్ పోలీస్ (టీజీఎస్పీ)కు అప్పగించారు. అయితే భద్రతతోపాటు అగ్నిప్రమాదాల నుంచి రక్షణ వంటి పలు అంశాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన ఎస్పీఎఫ్‌నకు సచివాలయం భద్రత బాధ్యతలు అప్పగించాలని ఆగస్టు 5న ప్రభుత్వానికి డీజీపీ ప్రతిపాదించారు. డీజీపీ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం భద్రత బాధ్యతలను టీజీఎస్పీ నుంచి తీసుకోవాలని ఎస్పీఎఫ్‌ను ఆదేశించింది.



## దోచుకున్న ఆస్తులు కాపాడుకునేందుకే జగన్
# తాపత్రయం: గంటా

**విశాఖపట్నం :** దోచుకున్న ఆస్తులు కాపాడుకునేందుకు వైకాపా అధ్యక్షుడు జగన్ తాపత్రయ పడుతున్నారని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విమర్శించారు. ఆ పార్టీ మునిగిపోయిన నావ అని.. ఒకరిద్దరు కూడా అందులో మిగలరని చెప్పారు. విశాఖపట్నంలోని తన నివాసంలో గంటా శ్రీనివాసరావు మాట్లాడారు. వాలంటీర్లు లేకుండా పింఛన్ల పంపిణీ సాధ్యం కాదన్న వైకాపా నేతలు ఇప్పుడు చూస్తున్నారా?అని వ్యాఖ్యానించారు. “భవిష్యత్తులో అన్న క్యాంటీన్లలో భోజనం ఉచితంగా అందించే ఆలోచన ఉంది. అధ్వాన రోడ్లపై దృష్టి పెట్టాం.. అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నాం. విశాఖకు మరిన్ని ఐటీ కంపెనీలు వచ్చేలా మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారు. నగర అభివృద్ధిపై శనివారం సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తారు. స్టీల్‌ప్లాంట్ అంశంలో చిత్తశుద్ధితో ఉన్నాం” అని గంటా శ్రీనివాసరావు అన్నారు.

## తప్పు చేసిన వారిని వదిలిపెట్టను..
# రాజకీయ కక్షసాధింపులకు పోను

2.0లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు

### మొన్నటి ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు, జనసైనికుల రాజీలేని పోరాటం

- వైకాపా నేతలు ప్రజాస్వామ్య హద్దులు దాటి ఇబ్బంది పెట్టారు
- బాధ్యతగల ప్రజాప్రతినిధిని.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టను
- నాయకుడు అంటే ప్రజల మనస్సుల్లో అభిమానం ఉండాలి
- సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిని నేను...
- కట్టెల పొయ్యితో మహిళలు పడిన బాధలు నాకు తెలుసు
- దీపం పథకం కింద సిలిండర్ ఇచ్చి మహిళల కష్టాలు తీర్చా
- డ్వాక్రా సంఘాలకు మళ్లీ పూర్వ వైభవం తెస్తాం
- మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాం
- ఒక్క అవకాశం అంటూ వచ్చి.. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారు
- చంద్రబాబు ఇచ్చిన దీపం వెలుగులను వైకాపా ప్రభుత్వం ఆర్పేసింది
- ఉద్దానం సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి
- ఉత్తరాంధ్ర యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం
- ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తెచ్చి వలసలు అరికడతాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**ఈదుపురం:** మహిళలు అన్ని వేళలా ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీపం 2.0లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఈదుపురంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో సీఎం మాట్లాడారు. “మొన్నటి ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు రాజీలేని పోరాటం చేశారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్య హద్దులు దాటి ఇబ్బంది పెట్టారు. బాధ్యతగల ప్రజాప్రతినిధిని.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టను, రాజకీయ కక్షసాధింపులకు పోను. నాయకుడు అంటే ప్రజల మనస్సుల్లో అభిమానం ఉండాలి. సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిని నేను. కట్టెల పొయ్యితో మహిళలు పడిన బాధలు నాకు తెలుసు. దీపం పథకం కింద సిలిండర్ ఇచ్చి మహిళల కష్టాలు తీర్చా. డ్వాక్రా సంఘాలకు మళ్లీ పూర్వ వైభవం తెస్తాం. మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాం.

**పింఛను మొత్తాన్ని 3 నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చు..** ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని చెప్పిన విషయం నాకు గుర్తుంది. గ్యాస్ సిలిండర్‌కు మీరు కట్టిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ అయ్యేలా చూస్తాం. సిలిండర్‌కు డబ్బు కట్టే పనిలేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. 64లక్షల మందికి పింఛను ఇస్తున్న ప్రభుత్వం మనదే. అన్ని రాష్ట్రాల కంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నాం. ఆర్థిక సమస్యలు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నాం. ప్రభుత్వం వద్ద డబ్బు లేదు.. ప్రజలకు అండగా ఉండాలనే మనసుంది. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అండగా ఉన్నాం. పింఛను మొత్తాన్ని 3 నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చు. పింఛను ఎవరు ఆపినా నిలదీయండి.. అది మీ హక్కు. పింఛను డబ్బును

సూర్య



## తప్పు చేసిన వారిని వదిలిపెట్టను..

# రాజకీయ కక్షసాధింపులకు పోను

(మొదటిపేజీ తరువాయి)

ఇంటి వద్దే గౌరవంగా ఇవ్వాలని ఆదేశించాం.

**బెల్టు షాపులు పెడితే బెల్టు తీస్తా..** ఉచితంగా ఇసుక ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం. ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టు కింద అరెస్టు చేస్తాం. మా హయాంలో నాసిరకం మద్యం ఉండదు. బెల్టు షాపులు ఉండవు. బెల్టు షాపులు పెడితే బెల్టు తీస్తా. కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన ప్రజల కోసం అనునిత్యం కష్టడతాం. పోలవరం కోసం రూ.990 కోట్లతో కొంత్త డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. ఫేజ్-1 కింద కేంద్రం రూ.12,500 కోట్లు ఇచ్చింది. అమరావతిని మళ్లీ గాడిలో పెట్టాం. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించింది. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని హామీ ఇచ్చాం. ఇప్పటికే రెండు.. మూడు సమావేశాలు జరిగాయి. కేంద్రం డబ్బులు కూడా ఇచ్చింది. రెండో ఫర్నేస్‌లో ఆపరేషన్ ప్రారంభమైంది. విశాఖ రైల్వే జోన్‌కు లైన్ క్లియర్ చేశాం. రేపో.. ఎల్లుండో భూమి పూజ




చేస్తాం. టెక్కలి లేదా పలాసలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తాం. మూలపేటలో 10వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు డిసెంబరు లోపు ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు చేశాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. అర్హులైన అందరికీ ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు ఇస్తాం" అని చంద్రబాబు వివరించారు. ఒక్క అవకాశం అంటూ వచ్చి.. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ధ్వజమెత్తారు. చంద్రబాబు ఇచ్చిన దీపం వెలుగులను వైకాపా ప్రభుత్వం ఆర్పేసిందన్నారు. ఉద్దానం సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం చంద్రబాబును కోరారు. ఉత్తరాంధ్ర యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తెచ్చి వలసలు అరికడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే అశోక్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పలమనేరు డీఎస్పీ ఎదుట హాజరైన

# వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి..

ఎందుకో తెలుసా..?

**పుంగనూరు అల్లర్ల కేసులో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, బెయిల్ షరతుల ప్రకారం పలమనేరు డీఎస్పీ కార్యాలయంలో హాజరయ్యారు. కోర్టు ఆదేశాల మేరకు షూరిటీలు సమర్పించారు. మిథున్ రెడ్డితో పాటు మరికొందరు నిందితులు కూడా ఈ కేసులో ఉన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి డీఎస్పీ ముందు హాజరు కావాలన్న షరతు ఉంది.**



చిత్తూరు జిల్లా పుంగనూరు అల్లర్ల కేసులో ముందస్తు బెయిల్ పొందిన రాజంపేట వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి.. శుక్రవారం పలమనేరు డిఎస్పీ కార్యాల యానికి వచ్చారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు పలమనేరు డీఎస్పీ కార్యాలయానికి చేరుకున్న మిథున్ రెడ్డి.. బెయిల్ లోని షరతులు ప్రకారం షూరిటీలు సమర్పించారు. గత జూలై 18 న పుంగనూరు అల్లర్ల కేసులో మిథున్ పై రెండు కేసులు నమోదయ్యాయి.. మిథున్ తో పాటు 29 మంది కేసుల్లో నిందితులుగా ఉన్నారు. ఈ కేసుల్లో విచారణ అధికారిగా ఉన్న పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ రావు ఉన్నారు. ఇప్పటికే పుంగనూరు అల్లర్ల కేసులో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు నుంచి షరతులతో కూడిన బెయిల్ పొందిన మిథున్.. ప్రతి 15 రోజులకు ఒకసారి విచారణ అధికారి ముందు హాజరు కావాలని కండిషన్ ఉంది. మూడు నెలలు వరకు అమలులో ఉన్న ఈ కండిషన్ మేరకు మిథున్ ఈ రోజు పలమనేరు డిఎస్పీ కార్యాలయానికి వచ్చారు. రెండు కేసుల్లోనూ ఏ 1 ముద్దాయిగా ఉన్న మిథున్ ఈ రోజు రెండు కేసుల్లో బెయిల్ పొందారు. ఇందులో భాగంగా జామీనుదారులతో కలిసి డీఎస్పీని ఎంపీ మిథున్ రెడ్డి కలిశారు. పలమనేరు డీఎస్పీ కార్యాలయానికి వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వస్తున్నట్లు సమాచారం అందుకున్న వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పలమనేరుకు చేరుకున్నారు. చిత్తూరు రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద మిథున్ కు వైసీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. అక్కడి నుంచి నేరుగా డి.ఎస్.పి కార్యాలయానికి చేరుకున్న మిథున్.. ముందస్తు బెయిల్ పై కోర్టు ఆర్డర్, కోర్టు ఉత్తర్వు మేరకు షూరిటీ లను సమర్పించారు. కోర్టు ఉత్తర్వుల మేరకు స్టేషన్ బెయిల్ మంజూరు చేశారు విచారణ అధికారి డీఎస్పీ ప్రభాకర్ రావు.. అనంతరం మీడియాతో మాట్లాడకుండా మిథున్ రెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయారు. మిథున్ డిఎస్పీ కార్యాలయానికి వస్తారని తెలిసి పెద్ద ఎత్తున పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ఏలూరులో పేలుడు.. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పార్థసారథి

**ఏలూరు (వన్ టౌన్):** ఏలూరులో బాణసంచా తీసుకెళ్తుండగా భారీ పేలుడు సంభవించి ఓ వ్యక్తి మృతి చెందాడు. మృతుడు సుధాకర్ కుటుంబ సభ్యులను మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పరామర్శించారు. ప్రమాదంపై ఆరా తీశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. దీపావళి పండగ పూట ఇలాంటి ప్రమాదం జరగడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. పార్టీ తరపున రూ.లక్ష, మున్సిపల్ కార్పొరేషన్ నుంచి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా, మృతుడు భార్యకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

## ఏపీలో వర్షాలు ఇంకా కొనసాగుతాయా..?

**ఏపీని వర్షాలు వదలట్లేదు.. మరో ఉపరితల ఆవర్తనం బంగాళాఖాతంలో ఏర్పడిన కారణంగా రాష్ట్రమంతటా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం చెప్పింది. ఆ వివరాలు ఇలా..**



సగటు సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల నుండి 5.8 కిలోమీటర్లు మధ్య విస్తరించి, నైరుతి బంగాళాఖాతం, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో ఉన్న నిన్నటి ఉపరితల ఆవర్తనం ఈ రోజు బలహీనపడింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ అంతటా రానున్న మూడు రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉండనున్నాయో అమరావతి వాతావరణ కేంద్రం ఓ ప్రకటన విడుదల చేసింది.

**శుక్రవారం:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**శని, ఆదివారాల్లో:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**రాయలసీమ:- ఈరోజు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

## ఎందుకమ్మా ఇలా చేశావ్.. కన్న కొడుకు కళ్లలోనే కారం కొట్టి..

ఆస్తుల ముందు అప్యాయతలు, అనురాగాలు కనుమరుగైపోతున్నాయి.. కన్న వారిని సైతం అడ్డుతొలగించుకునేందుకు సైతం వెనుకాడటం లేదు. అర ఎకరం పొలం కోసం ఆరు నెలల



నుండి కొనసాగుతున్న వివాదం.. ఏకంగా ఆ తల్లి కన్న కొడుకునే చంపుకునే వరకు వెళ్లింది.. అయితే పోలీసులు విచారణలో కొన్న కొడుకును తల్లి, అతని సోదరులు కలిసి పక్కా ప్లాన్ ప్రకారమే హత్య చేశారని తెలుసుకున్న పోలీసులు అందరిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇరవై ఏళ్ళ క్రితం క్రోసూరు మండలం హసనాబాద్ కు చెందిన హుస్సేన్ కి మున్నిబీకి వివాహమైంది. వీరికి మహబూబ్ బాషా జన్మించిన రెండేళ్ల తర్వాత విబేధాలు వచ్చాయి. దీంతో వీరిద్దరూ విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత మున్నీబి తమ్మవరానికి చెందిన కరిముల్లాను పెళ్లి చేసుకొని వెళ్లిపోయింది. కరిముల్లా, మున్నిబీలకు ఇద్దరూ సంతానం కలిగిన తర్వాత కరీముల్లా కూడా చనిపోయాడు. దీంతో మున్నిబీ తన ఇద్దరూ బిడ్డలను తీసుకొని హసనాబాద్ వచ్చింది. అయితే, మొదటి భర్త సంతానమైన మహబూబ్ బాషాకి తన తండ్రి ఆస్తి మొత్తం దక్కింది. రెండో భర్త కుమారుడైన బాసిత్ కి తక్కువ ఆస్తి వచ్చింది. ఈ క్రమంలోనే తన మొదటి భర్త ద్వారా తనకు రావాల్సిన ఆస్తి విషయంలో కుమారుడైన మహబూబ్ భాషాకి మున్నిబీకి మధ్య వివాదం నడుస్తోంది. ఈ వివాదం నడుస్తుండగానే మహబూబ్ బాషాకి అదే ఊరికి చెందిన యువతితో వివాహమైంది. దీంతో తమకు ఆస్తి రాదన్న భావన మున్నిబీ, బాసిత్ కు ఏర్పడింది. ఆస్తిని దక్కించుకోవాలంటే మహబూబ్ బాషా అడ్డుతొలగించుకోవాలన్న ఆలోచన తల్లికొడుకులకు వచ్చింది. ఈ క్రమంలో వారం రోజుల క్రితం మహబూబ్ భాషా ఇంటి పైకి తల్లి మున్నిబీ, తమ్ముడు బాసిత్ మరో పది మంది కలిసి గొడవకు వెళ్లారు. మహబూబ్ భాషా కళ్లలో తల్లే కారం కొట్టగా మిగిలిన వారంత కలిసి దాడి చేశారు.. అడ్డుకోవడానికి ప్రయత్నించిన మహబూబ్ బాషా బావమరిదిపై కూడా దాడి చేసి గాయపర్చారు. ఇదంతా కూడా ఆస్తి వివాదంలో జరిగిన గొడవగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అయితే, తీవ్ర గాయాలపాలైన భాషా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. వెంటనే కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్న సమయంలో అసలు విషయం వెలుగు చూసింది. దీంతో హత్య కేసు నమోదు చేసిన పోలీసులు పదిమందిని అరెస్ట్ చేశారు.

## మూసీ పునరుజ్జీవం ప్రాజెక్ట్‌పై

# సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్..

### తొలి దశలో ఎక్కడి నుంచంటే..?

**సీఎం రేవంత్ రెడ్డి వరుసగా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ,**
**మూసీ నది పునరుద్ధరణ కోసం ప్రణాళికలు ఫైనల్ చేసే పనిలో ఉన్నారు.**

ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్ చేస్తామని, హుస్సేన్ సాగర్‌ను శుద్ధి చేస్తామని, లండన్‌లోని థేమ్స్‌ను పోలి ఉండేలా మూసీ నదిని పునరుద్ధరిస్తామని రాజకీయ నాయకులు చాలా




కాలంగా వాగ్దానం చేస్తూనే ఉన్నారు..మనం వింటూనే ఉన్నాం. కానీ ఇప్పుడు మూసీపై ప్రకటనలే కాదు.. పునరుజ్జీవం దిశగా కాంగ్రెస్ సర్కార్ వేగంగా అడుగులు వేస్తోంది. ఒకటిన్నర లక్షల కోట్లతో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆల్రెడీ ప్రకటించారు. అందుకు తగ్గట్లుగానే అడుగులు వేస్తున్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదట మూసీ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించింది. సీఎం రేవంత్ రెడ్డి వరుసగా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, మూసీ నది పునరుద్ధరణ కోసం ప్రణాళికలు ఫైనల్ చేసే పనిలో ఉన్నారు. 15 రోజుల్లో గోదావరి నీటిని గండిపేటకి తరలించేందుకు టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని బావిస్తోంది రాష్ట్ర సర్కార్. మూసీ ప్రాజెక్టు తొలి దశలో గండిపేట నుండి బాపూఘాట్ వరకు పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. బాపూఘాట్ ప్రాంగణంలో ప్రపంచంలోనే అతి పెద్ద గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ విగ్రహం ప్రాంతంలో సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తోంది. అంతేకాక, ఈ ప్రాంతం అభివృద్ధి చెందేలా, సుందరీకరణ పనులు చేపట్టడం ద్వారా హైదరాబాద్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మూసీ నదిలో ప్రవేశించే నీటిని శుద్ధి చేయడం ద్వారా నది ప్రక్షాళన చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రక్రియలో ఎస్టీపీలను రూ. 7 వేల కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. శుద్ధి చేసిన నీరు మూసీలో కలుస్తుండటంతో, ఈ నది కాలుష్యం తగ్గనుంది. దీని కోసం ఈ వారం లో టెండర్లను పిలవనుంది ప్రభుత్వం. ఇందుకు మల్లన్న సాగర్ నుండి ఉస్మాన్ సాగర్‌కు నీటిని తరలించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు తొలి దశ పనులపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టారు. ముఖ్యంగా మూసీ పరిసర ప్రాంతాల శుభ్రత, సుందరీకరణ పనులు వేగంగా జరిగేందుకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టు ప్రారంభమవడం ద్వారా మూసీ నది పునరుద్ధరణకు కొత్త వెలుగులు తేవడమే కాకుండా, నగరంలోని ప్రజలకు పరిశుభ్ర నీటి వనరులు అందించడం కూడా సాధ్యమవుతుందని రేవంత్ రెడ్డి సర్కార్ భావిస్తోంది.

## ఇద్దరి మధ్య జాతి వైరమున్నా..

# స్నేహ ధర్మాన్ని చాటుతున్న మూగజీవాలు..!

**అశ్వారావుపేటలో ఒక కుక్క- కోతి తమ శత్రుత్వాలు మరిచి ఎంతో స్నేహంగా ఉండటం చూసిన స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు.**

ఒకరు గ్రామ సింహం.. మరొకరు అంజన్న ప్రతిరూపం. ఈ ఇద్దరూ ఎక్కడ ఎలా ఎదురుపడ్డా.. ఆ గొడవ మాములుగా ఉండదు. అయినా సరే ఆ ఇద్దరి స్నేహం.. చూసి



ఒక్కొక్కరూ ముక్కున వేలేసుకుంటు న్నారు. స్నేహమంటే మాదేనంటు న్నాయి. ఎక్కడ ఎప్పుడు ఎలా కుదిరిందో కానీ ఈ ఫ్రెండ్‌షిప్.. అలా ఒకరిపై మరొకరెక్కి ఎంచక్కా కొనసాగుతోంది. ఇద్దరి మధ్య జాతి వైరమున్నా సరే.. దాన్ని కాదని ఈ రెండు మూగజీవులు.. తమకు తోచిన స్నేహ ధర్మాన్ని చాటుతున్నారు. రోజు రోజుకీ మనుషుల మధ్య అంతరాలు ఏర్పడుతున్నాయి, కానీ ఒకప్పుడు మూగ జీవాల మధ్య ఈ ద్వేషాలు శత్రుత్వాలు ఉండేవి మనకందరికీ తెలుసు, కోతి తన జాతి కానీ మిగతా జంతువులతో ఎలా స్నేహంగా ఉంటుందో ఈ వీడియో చూడండి.. రెండూ రెండే.. కుక్క- కోతి కనిపించగానే దాన్ని తరిమి తరిమి కొట్టాలని చూస్తుంది. అదే కోతి.. కుక్కను ఉడికించి ఉడికించి వేధిస్తుంది. కానీ ఇక్కడ మాత్రం.. మా మధ్య మాత్రం ఎలాంటి పొరపచ్చాలు లేవబ్బా.. మేం అవడానికి కోతీ- కుక్క అయ్యామేమోగానీ.. మేమిద్దరం ఒకటే.. సోల్ మేట్స్.. అంటూ.. హల్ చల్ చేస్తున్నాయి.. పాము-ముంగిస, కోడి-కుక్క,కోతి-కుక్క ఇంకా అనేక జంతువుల మధ్య ద్వేషం ఉంటుంది, కానీ అశ్వారావుపేటలో ఒక కుక్క- కోతి తమ శత్రుత్వాలు మరిచి ఎంతో స్నేహంగా ఉండటం చూసిన స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇలా మనుషులు కూడా స్నేహంగా ఉంటే ఎంతో బాగుంటుంది అని అనుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట లోని గెస్ట్ హౌస్ బజారులో కుక్క -కోతి ఎంతో స్నేహంగా ఉంటూ, సరదాగా ఆడుకొంటున్నాయి. కుక్క కోతి ఒళ్ళో తల పెట్టుకొంటే కోతి కుక్క శరీరంలోని పేలు తీస్తూ, రెండు దాగుడు మూతలు ఆడుకొంటున్నాయి. అటువైపు స్థానికులు తిరుగుతున్న ఎవరిని పట్టించుకోకుండా ,ఆ రెండు ఆప్యాయంగా ఆనందంగా గడుపుతున్నాయి అశ్వారావుపేట పట్టణంలో గత కొద్ది నెలలుగా కోతుల గుంపు సంచారం పెరిగిపోయింది. ఈ కోతుల సమూహం పట్టణమంతా తిరిగి మధ్యాహ్నం గెస్ట్ హౌస్ బజారుకు చేరుతున్నాయి. ఈ సమూహంలోని ఒక కోతికి ఇక్కడ ఉంటున్న కుక్కతో స్నేహం ఏర్పడింది. ఈ కుక్క ఆ కోతి వచ్చే సమయానికి అక్కడకు చేరుకుంటుంది. ఇక రెండు కలిసి చేసే హడావుడి మాములుగా ఉండదు. దాగుడు మూతలు, పేలు చూడడం, కుక్క పైకి ఎక్కి కోతి విన్యాసాలు చేయడం, సరదాగా ఆదుకోవడం బజారులోని రోడ్డు తమదే అన్నట్లు వ్యవహారిస్తాయి. అటువైపు,ఇటువైపు వెళ్లే పాదచారులు, చుట్టు పక్కన నివసించే స్థానికులు వీటి విన్యాసాన్ని ఎంతో తీక్షణంగా వీక్షిస్తుంటారు. ఈ దృశ్యాలు చూసిన స్థానిక ప్రజలు నివ్వెరపోతూ, ఇప్పటి కాలం ప్రజలు వీటిని చూసి అయిన మారాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా జంతువుల మధ్య ఐక్యత , స్నేహాన్ని అభినందించాల్సిందే!

## మాది మంచి ప్రభుత్వమే..

# కానీ మెతక ప్రభుత్వం కాదు

**(మొదటిపేజీ తరువాయి)** అన్నారు. ఏలూరు జిల్లా జగన్నాథపురంలో ఏర్పాటు చేసిన సభలో పవన్ మాట్లాడారు. "ప్రజలు మాపై భరోసాతో ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా చేసి మాపై ఎంతో బాధ్యత పెట్టారు. వైకాపా చేసిన దోపిడీ కారణంగా అనేక ఇబ్బందులు తలెత్తాయి. వైకాపాను ప్రజలు తరిమికొట్టినా, కేవలం 11 సీట్లకే పరిమితమైనా వారి నోళ్లు ఆగడం లేదు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. సామాజిక మాధ్యమాల ద్వారా ఏది పడితే అది మాట్లాడుతాం అంటే మాత్రం చూస్తూ ఊరుకోం. మాది మంచి ప్రభుత్వమే కానీ మెతక ప్రభుత్వం కాదని వైకాపా నేతలు గుర్తు పెట్టుకోవాలి. సోషల్ మీడియాలో ఆడబిడ్డలను ఇబ్బంది పెట్టే విధంగా పోస్టులు పెడుతున్నారు. ప్రభుత్వం ప్రతి విషయాన్ని గమనిస్తోంది.



ఆడబిడ్డల భద్రత విషయంలో ఏమాత్రం తేడా వచ్చినా తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటాం. జగన్ సోదరి షర్మిల.. 'నా ప్రాణాలకు రక్షణ కావాలి. అదనంగా సెక్యూరిటీ కల్పించాలి అని అడిగారు. అమ్మా.. మీ అన్న కల్పించలేకపోయాడేమో కానీ.. మీ ప్రాణాలకు కూటమి ప్రభుత్వం రక్షణగా ఉంటుంది. ఒక బాధ్యతగల నాయకురాలిగా మీరు ఎన్ని విమర్శలైనా చేయొచ్చు. మీరు అప్పీల్ చేసుకోండి.. సీఎం దృష్టికి తీసుకెళ్లి మీకు రక్షణ కల్పించే బాధ్యత మేం తీసుకుంటాం.

# సందడిగా దీపావళి వేడుకలు

**విజయవాడ నవంబర్ 01 సూర్య న్యూస్** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోని భవానిపురంలో గల సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్లో గురువారం దీపావళి వేడుకలను



సందడిగా నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పశ్చిమ బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పాల్గొని హాస్టల్ విద్యార్థులతో దీపావళి పండుగను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ విద్యార్థులతో కలిసి దీపావళి పర్వదినాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు దీపావళి టపాసులు, స్వీట్లు అందజేశారు. విద్యార్థినులు బాణసంచా కాలుస్తూ హాస్టల్లో సందడి చేశారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ టి ఆదిలక్ష్మి, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, జనరల్ సెక్రెటరీ బోగవల్లి శ్రీధర్, భవానిపురం మండలాధ్యక్షులు పచ్చిపులుసు ప్రసాద్, జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయ్, కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ల అందజేత

**జగ్గయ్యపేట నవంబర్01 సూర్యన్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీపం 2 పథకంలో భాగంగా దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను చిల్లకల్లు రోడ్డులోని



ఎచ్ పీ గ్యాస్ కంపెనీ వద్ద సోమవారం ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు కొండంత అండగా, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా ఎన్టీఆర్ నిలిస్తే ఆయన బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పయనిస్తూ ఆంధ్రప్రదేశ్ ని పేదరికం లేని రాష్ట్రంగా నిలిపేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్నారని అన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నా ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేయడం మహిళా సంక్షేమం, గౌరవం, భద్రత, ఎదుగుదల పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి ని తెలియచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, నూకల కుమార్ రాజా, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కట్టా వెంకట నరసింహారావు, గింజుపల్లి రమేష్, కానూరి కిషోర్, గడ్డం హుస్సేన్, ధూళిపాళ్ల లక్ష్మణరావు, కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్, పూసల పుల్లారావు,దువ్వాల రామకృష్ణ,మీసాల చిట్టిబాబు, నోముల రఘు, కాకులపాటి కృష్ణమోహన్, నూకల బాలకృష్ణ, ప్రకాష్, కళ్యాణం సూర్యప్రకాశ్, చిలుకూరి కార్తీక్, పసుమర్తి మహేష్, నాయిని రజిని, పితాని శ్రీనాథ్ మరియు జనసేన నాయకులు షౌకత్ అలీ, ఈమని కిషోర్, మోసిన్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఈఎంసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ

**దుత్తలూరు నవంబర్ 01సూర్య న్యూస్** మండలంలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు శుక్రవారం బుచ్చిరెడ్డిపాలెంలోని న్యూ రామచంద్రాపురం గ్రామంలోని





మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, దగదర్తి మండలం చెన్నూరు గ్రామం అలాగే దగదర్తి గ్రామానికి చెందినటువంటి చలమచర్ల హరిత, పొట్లూరి మీనా కుట్టుమిషన్ నేర్చుకున్న నేపథ్యంలో వారు సొంతం గా కుట్టు మిషన్ కొనుక్కునేందుకు ఆర్థిక స్తోమత సరిలేనందు వలన వారు ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారిని సంప్రదించగా వెంటనే స్పందించి కుట్టు మిషన్ లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే మహిళలు ఇంటి పనులకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతూ, కుట్టు మిషన్ నేర్చుకున్న మహిళలు సొంతం గా బట్టలు కుట్టుకొని వాళ్ళ కుటుంబ జీవనోపాధిని మరింతగా మెరుగు పడాలని ఈ కుట్టు మిషన్ లు కొనుగోలు చేసి పంపిణీ చేయడమైనదని అన్నారు. అనంతరం ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు ఎన్నో ప్రాంతాల్లో దేవుని కృపను బట్టి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

### అమరజీవికి ఎమ్మెల్యే...

## తాతయ్య నివాళులు

**జగ్గయ్యపేట నవంబర్01 సూర్యన్యూస్** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో జమ్మి చెట్టు సెంటర్ వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు




విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్( తాతయ్య), మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు రాష్ట్రం కోసం, ప్రజల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అసు వులు బాసిన త్యాగమూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములని కొనియాడారు. పొట్టి శ్రీరాములు పోరాటం ప్రతి తెలుగు వారికి గర్వ కారణం, స్ఫూర్తిదా యకమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### పాత శివాలయం కార్తీక మాస ఆహ్వాన పత్రికను...

# ఆవిష్కరించిన ఈవో నటరాజన్ షణ్ముఖ

**విజయవాడ నవంబర్ 01సూర్య న్యూస్** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బ్రాహ్మణ వీధిలో ఉన్నటువంటి దేవాదాయ ధర్మాదాయ శాఖ పాత శివాలయం దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భంగా నెల రోజులు శివాలయంలో జరిగే కార్యక్రమాలపై దేవస్థానం ఆవరణలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించి అనంతరం దేవస్థానం ఈవో నటరాజన్ షణ్ముఖ మాట్లాడుతూ నవంబర్ 2 తేదీ నుండి డిసెంబర్ 1 తేదీ వరకు జరగనున్న కార్తీక మాసం అభిషేక మహోత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతాయని ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి. ఆనం రామనారాయణరెడ్డి స్థానిక పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ లు పాల్గొంటారని..కార్తీక మాసం నెల రోజులు పాటు స్వామి వారికి జరిగే అత్యంత ఘనంగా రుద్రాభిషేక కార్యక్రమాలకు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసే విధంగా చేపట్టమని. కార్తీక



మాసంలో జరుగు నాలుగు సోమవారాలు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాటు చేశామన్నారు. పాలకమండలి చైర్మన్ బొమ్ము మధు మాట్లాడుతూ ఈ పాత శివాలయంలో ఈ నెల రోజులు పాటు కార్తీకమాసంలో పరమేశ్వరుడికి ప్రతిరోజు ఉదయం ప్రత్యేక పూజలు అభిషేకాలు,రుద్రాభిషేకాలు జరుగుతుందని అలాగే ఎక్కడా లేని విధంగా శ్రీ భ్రమరాంబ అమ్మవారికి 30 రోజులపాటు 30 అవతారాలతో అలంకారాలు చేసి శ్రీ భ్రమరాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని అన్నారు. ఇంకా దేవస్థానం అర్చకులు నాగరాజు శర్మ, నంబూరి గురుస్వామి మాట్లాడుతూ కార్తీక మాసంలో జరుగు విశిష్టలు ప్రజలందరికీ తెలుసుకునే విధంగా వివరించారు. ఈ మీడియా సమావేశంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు రామ్ పిల్ల వాసు,నాగోతి విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.


### వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వెలంపల్లి శ్రీనివాసరావు ,మల్లాది విష్ణు**

**విజయవాడ నవంబర్ 01 సూర్య న్యూస్** నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ





కార్యాలయం సమీపం లో గల, త్రిమూర్తి చౌక్ నందు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకలలో పాల్గొని పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ, కొణిజేటి రోశయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి, పి ఎ సి మెంబర్, విజయవాడ పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు , సెంట్రల్ నియోజకవర్గ ఇంచార్జ్ మల్లాది విష్ణు అనంతరం పేదలకు పండ్లు పంపిణి చేసారు ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నవంబర్ 1 వ తేదీ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణం త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు కి ఘనంగా నివాళులర్పించారని తెలిపారు. 1956 లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ప్రారంభించినపుడు నుంచి నవంబర్ 1వ తేదీన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. దురదృష్టం సాతు ఆంధ్ర రాష్ట్రం నుంచి తెలంగాణ విడిపోయినప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పని చేశారని తన ప్రభుత్వ హయంలో 5 సంవత్సరాలలో ఏ ఒక్క సంవతసరం కూడా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం జరపకుండా పొట్టి శ్రీరాములు యొక్క ప్రాణ త్యాగానికి ఫలితంగా వచ్చిన ఆంధ్రరాష్ట్రాని, పొట్టి శ్రీరాములు ని, అప్పటి నాయకులను చంద్ర బాబు నాయుడు.అవమానించారన్నారు. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న సమయంలో అనేక మంది నవంబర్ 1వ తేదీన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం జరపాలని కోరారని, జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయిన మొదటి సంవత్సరంలోనే నవంబర్ 1వ తేదీన అధికారికంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరపాలని ఆదేశాలు జారీ చేసి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న 5 సంవత్సరాలు కూడా నవంబర్ 1వ తేదీన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంగా ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. 2024 లో మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారని మళ్లీ ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరపకుండా మరిచిపోయారన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం లేకుండా ఈ కూటమి ప్రభుత్వం , చంద్రబాబు చేసారని మండిపడ్డారు. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం వల్లే ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని డిప్యూటీ సియం పవన్, సియం చంద్రబాబు అనేక సార్లు చెప్పారన్నారు. చంద్రబాబు , పవన్ కు ఇప్పుడెందుకు ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం గుర్తుకులేదని ప్రశ్నించారు. చంద్రబాబు తన తప్పును సరిదిద్దుకోవాలన్నారు. నవంబర్ 1ని ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరపాలని డిమాండ్ చేసారు. అనేక సభల్లో చెప్పిన పవన్ కు ఇప్పుడెందుకు పొట్టిశ్రీరాములు త్యాగం గుర్తుకులేదని ప్రశ్నించారు. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగాన్ని అవమానించొద్దని చంద్రబాబు, పవన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయ రెడ్డి , ఎండి ఇర్ఫాన్, బాపతి కోటిరెడ్డి ,శిరంశెట్టి పూర్ణ , ఆర్యవైశ్య నాయకులు కొనకళ్ల విద్యాధరరావు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**ఎంపిడిఓ వరలక్ష్మి**



**హలహర్వి నవంబర్ 01 సూర్య న్యూస్:** వృద్ధులకు ,వితంతులకు ,వికలాంగులకు, ఒంటరి మహిళలకు ఎంపీడీవో వరలక్ష్మి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటింటికీ వెళ్ళి లబ్ధిదారులకు నగదు పంపిణీ చేశారు. శుక్రవారం మేదే హల్, చింతకుంట,హలహర్వి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడీఓ వరలక్ష్మీ మాట్లాడుతూ మాటకు కట్టబడి పెంచిన పెన్షన్లను అందజేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదే అన్నారు. ప్రజలు మధ్య పండగ వాతావరణంలో పెన్షన్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి అయ్యేలా లక్ష్యంగా చూడాలని పంచాయతీ సెక్రెటరీలకు, సచివాలయం సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ హరిబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చంద్రబాబు,తదితరులు పాల్గొన్నారు.

## పరిసర ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచండి

**:తెదేపా నాయకుడు ఆర్ఆర్ రమేష్**



**పామిడి నవంబర్01 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి పశు వైద్యశాల నందు శుక్రవారం పామిడి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ప్రజాబంధు ఆర్ఆర్ రమేష్ వైద్యశాల సందర్శించి అక్కడ ఉన్నటువంటి వైద్యాధికారి ఉష్శశ్రీ తో ఆర్ఆర్ రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మండల ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు ఇక్కడకు వచ్చినటువంటి రైతులతో మంచిగా సంప్రదించి పశువులకు ప్రభుత్వం నుండి ఏవైనా మందులు వచ్చిన రైతులకు సహకరించి కచ్చితంగా పశువులకు వైద్యం చేయాలన్నారు వీటితో పాటు ఇక్కడ ఉన్నటువంటి వైద్యశాల చుట్టుప్రక్కల శుభ్రంగా ఉంచుకుంటే మనతోపాటు మన పశువులు కూడా ఎక్కడ కూడా అన్నవరజ్ఞాన బారులు పడకుండా ఆరోగ్యంగా ఉండేటట్లు చూసే బాధ్యత మీది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ సభ్యుని గా అక్కిన మునికోటేశ్వరావు

**దేవరపల్లి అక్టోబర్ 31సూర్య న్యూస్** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యునిగా అక్కిన ముని కోటేశ్వరరావు ఎంపికైన సందర్భంగా అభినందనలు తెలియజేసిన ఆలిండియా విష్ణు



సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు మరియు రాష్ట్ర మానవతా కన్వీనర్ బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు సందర్భంగా మాట్లాడుతూ అక్కిన ముని కోటేశ్వరావు ఆధ్యాత్మిక మరియు సేవా భావాలు కలిగిన ఆయన ఆలయాలు నిర్మాణానికి మరియు రుద్రభూమి ఏర్పాట్లు మరియు మినర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నారు. అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం పల్లంట్ల ఆలయం కమిటీ సభ్యులు కొయ్యలమూడి సురేంద్ర, ఇదుపుగంటి శివరాం ప్రసాద్, గ్రంధి ప్రభాకర్ శెట్టి, మొక్కపాటి శ్రీనివాసరావు, తదితరులు అభినందనలు తెలియజేసినారు.

# పెన్షన్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి







**విడవలూరు నవంబర్ 01 సూర్య న్యూస్**

విడవలూరు మండలం చౌక చర్ల పంచాయతీ తుమ్మగుంట గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదు నెలల్లో పెన్షన్ పంపిణీ లో ప్రభుత్వం రోడ్డు బడ్జెట్ లో ఉన్న ఎక్కడా రాజీ లేకుండా వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పెన్షన్ పంపిణీ చేస్తుంది. ప్రతినెల ప్రభుత్వ పెన్షన్ కార్యక్రమాల్లో పాల్గొనటం చాలా సంతోషం గా ఉందని వేమరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారు అలాగే అనంతరం తుమ్మగుంట అయ్యప్ప ఆలయ అభివృద్ధికి రెండు లక్షల నిధులు కేటాయించిన విపిఆర్ ఫౌండేషన్ ద్వారా రెండు లక్షలతో తక్షణమే ఆలయంలో మౌలిక సదుపాయాల ఏర్పాట్లు కు వచ్చే ఏడాది కల్లా ఆలయాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అలాగే పంచాయతీపై మండి పంట వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మీరు ఉండేది పనిచేయడానికి నాయకులు మాటలు ఎవ్వరి మాట వినకుండా పనిచేయాలని అన్నారు. ఇకనైనా ప్రజలకు సేవ చేయమని చెప్పారు. విడవలూరులో బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల బస్సు దగ్గరికి వచ్చారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూతిరుపతి నుంచి ఇక్కడికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇది క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు విజయవంతం చేయాలని కోరారు. తిరుపతిలో ఫ్యామిలీని వదిలి ఇక్కడ పరీక్షలు చేసినందుకు డాక్టర్లకు, ఆరోగ్య సిబ్బందికిధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాశం శ్రీహరి రెడ్డి, చెముకుల శ్రీనివాసులు, సత్యం రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, ఆవులు వాసు, నాయకులు పాల్గొన్నారు.

### ఉచిత డీఎస్సీ కోచింగ్...
## పునః ప్రారంభం :ఎమ్మెల్యే కాల్వ

**రాయదుర్గం నవంబర్ 01 సూర్య న్యూస్** రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు నివాసంలోనే శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే



మాట్లాడుతూ అర్హత కలిగిన నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఒక వరంగా ప్రారంభించిన డీఎస్సీ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని టెట్ పరీక్షల కారణంగా నెలరోజుల పాటు వాయిదా వేశామని మరల నవంబర్ మూడో తేదీన డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ పునఃప్రారంభిస్తున్నామని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఉచిత శిక్షణ కార్యక్రమానికి హాజరైన నిరుద్యోగుల కంటే ఇప్పుడు ఎక్కువ మంది నిరుద్యోగులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పట్టణ శివారు ప్రాంతం 74. ఉడేగోళం గ్రామంలో ఉన్న టెస్టల్ పార్క్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. అత్యంత ప్రతిభావంతులైన శిక్షకులను సుదూర ప్రాంతాల నుంచి రప్పించి శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయ నిరుద్యోగి ఉచిత డీఎస్సీ శిక్షణ ను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

### కుక్కల కూని ఆపరేషన్లకు...
## 16 లక్షలు స్వాహా - సిపిఎం

**రాయదుర్గం నవంబర్01 సూర్య న్యూస్** : రాయదుర్గం పట్టణంలోని పురపాలక సంఘంలో కుక్కలకు కూని ఆపరేషన్లు కు 16 లక్షల రూపాయలను ఖర్చు చేయడాన్ని



సిపిఎం అభ్యంతకరం వ్యక్తం చేశారు. కూని ఆపరేషన్ల పేరుతో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లుగా సిపిఎం తెలిపారు. శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి పత్రిక పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా డి మల్లికార్జున మాట్లాడుతూ,గతంలో ఎన్నడూ లేని విధంగా కుక్కలకు కూని ఆపరేషన్లు పేరుతో 16 లక్షల రూపాయలను ఖర్చు చేయడంలో ఆంతర్యం ఏమిటని మున్సిపల్ అధికారులను సిపిఎం ప్రశ్నిస్తున్నదని. కుక్కల కూని ఆపరేషన్ల కోసం 16 లక్షల రూపాయలను ఖర్చు చేసిన దానిపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. ఈ సంఘటనపై తక్షణమే జిల్లా మున్సిపల్ అధికార యంత్రాంగం స్పందించి కుక్కల కూని ఆపరేషన్లకు 16 లక్షల రూపాయలు ను ఖర్చు చేయడంపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను బహిర్గతం చేయాలని సిపిఎం డిమాండ్ చేశారు. 16 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇప్పటివరకు ఎన్ని కుక్కలకు కూని ఆపరేషన్లు చేయించారో అందుకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు తెలపాలన్నారు. జిల్లా మున్సిపల్ అధికారులను సిపిఎం డిమాండ్ చేశారు. కుక్కల కు కూని ఆపరేషన్ల కోసం 16 లక్షల రూపాయలను ఖర్చు చేయడంలో ఉన్న శ్రద్ధ మున్సిపల్ కార్మికులకు పనిముట్లు పరికరాలు అందించడంలో లేకపోవడం బాధాకరమని తెలిపారు. తక్షణమే జిల్లా మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల కూని ఆపరేషన్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. కుక్కల కూని ఆపరేషన్లలో అవకతవకలు, అవినీతి జరిగినట్లు నిరూపితమైతే అందుకు సంబంధించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ వారిని తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా మున్సిపల్ అధికార యంత్రాంగం స్పందించని యెడల ఈ అంశంపై సమగ్ర విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకునేంతవరకు సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు మధు తిమ్మరాజు, శివ, తిప్పేస్వామి, కృష్ణ నాయక్, అంజి, మారెన్న తదితరులు పాల్గొన్నారు.

### బావ కవిత చక్రవర్తి దేవులపల్లి
## 127వ జయంతి వేడుకలు

**కాకినాడ బ్యూరో నవంబర్ 01 సూర్య న్యూస్** భావ కవితా చక్రవర్తి దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి సాహిత్యానికి చేసిన సేవ మరువలేనిదని సాహితీ ప్రియులు డాక్టర్ జవహర్



పేర్కొన్నారు. బోట్ కక్లబ్ ఉద్యానవనంలో రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం( అరసం) ఆధ్వర్యంలో దేవులపల్లి 127 వ జయంతి ఘనంగా జరిగింది. ప్రముఖ సాహిత్య వేత్త పి పద్మజావాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ జవహర్ మాట్లాడుతూ 1897 నవంబర్ 1న సామర్లకోట మండలం చంద్రపాలెం గ్రామంలో జన్మించిన దేవులపల్లి ఆకాశవాణిలో గేయాలు, బాల గేయాలు, కార్మిక గీతాలు, భక్తి గీతాలను అనేక సంఖ్యలో రచించి వినిపించారని అన్నారు. ప్రముఖ సాహిత్య వేత్త డాక్టర్ శిరీష మాట్లాడుతూ సుకుమార సుందర సుమధుర లలిత మనోహర భావాలతో మూడు దశాబ్దాల పాటు సినీ సామ్రాజ్యాన్ని ఏలారని అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ ,కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారాలను అందించిందని అన్నారు. ఆయన సాహిత్యం తెలుగు భాషా గౌరవాన్ని మరింత పెంచిందని అన్నారు. విశ్రాంతి ఉపాధ్యాయులు పి. సుబ్బరాజు మాట్లాడుతూ తన సొంత ఇంటిని పాఠశాల నిర్వహించేలా ప్రభుత్వానికి ఉచితంగా ఇచ్చిన ధన్యజీవి అని అన్నారు. గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ దేవులపల్లి వంటి తెలుగు కవులు సాహితిలోకానికి దిక్సూచి వంటి వారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి గౌరీ నాయుడు, అడబాల రత్న ప్రసాద్, అద్దేపల్లి ఉదయభాస్కర్, కొమ్మూరి శ్రీనివాసరావు, దాసరి శ్రీధర్, వెన్నపు ప్రసాద్ పాల్, ఎం విజయలక్ష్మి, మంగతాయారు, ప్రసాద్ నాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి కార్తీక మహోత్సవాలు ప్రారంభం



**గుంతకల్లు నవంబర్ 01సూర్య న్యూస్** ప్రసిద్ధిగాంచిన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం నుంచి కార్తీక మాసం మహోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ ఈవో వాణి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 2 నుంచి ఈ కార్తిక మాస మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన భక్తాదులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఆలయ ఈవో వాణి తెలిపారు.

# గుట్టలు స్వాహా.!

**చెలరేగిపోతున్న గ్రావెల్ మాఫియా..!... అనుమతుల పేరుతో భారీగా దోపిడీ..! ...అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్..!**

**ఎలాంటి అనుమతులు లేవంటున్న ఏడి మైనింగ్..?**

**ఫిర్యాదులు పట్టించుకోని అధికార యంత్రాంగం..!**







**మణుగూరు నవంబర్ 01 సూర్య న్యూస్:** అడ్డగోలు తవ్వకాలు.. అక్రమార్కుల బరితెగింపుతో కొండలు కరిగిపోతున్నాయి. పచ్చని పంట పొలాలు పాడవుతున్నాయి.. రోడ్లు ఛిద్రం కావడంతో పాటుకొన్ని చోట్ల ప్రజల ప్రాణాలు పోతున్న పరిస్థితి. ఇంతజరుగుతున్నా ఇదేమిటని అడిగే పరిస్థితే కనిపించడంలేదు. నిబంధన లకు పాతరేసి..ప్రకృతి సంపదను కొల్లగొడుతూ.. మణుగూరు మండలంలోని, సాంబయిగూడెం, రామానుజవరం గ్రామంలో సాగుతున్న గ్రావెల్ అక్రమ దందాపై ప్రత్యేక కథనం...గుట్టలు కనిపిస్తే చాలు.. అక్రమార్కులు గుట్టలు స్వాహా చేస్తున్నారు. ప్రజాప్రతి నిధులు, అవినీతి అధికారుల అండతో అనుమతులకు మించి తవ్వకాలు చేస్తూ యథేచ్ఛగా ప్రజాధనాన్ని దోచుకుంటు న్నారు. పట్టపగలే అనుమతుల పేరుతో ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నా మండలంలో పట్టించుకునే దిక్కులేకుండా పోయింది. ప్రధాన రహదారుల పక్కన, నిత్యం వేలాది మంది తిరిగేప్రాంతాలు, గ్రామాల పక్క నుంచే నిరాటంకంగా గ్రావెల్ తరలిస్తున్నా అధికారులు నిద్ర నటిస్తుండటం విస్తుగొలుపుతోంది. అభివృద్ధి పనుల పేరుతో, స్థిరాస్తి వ్యాపారులు వేసే ప్లాట్లు, రోడ్ల పనులకు, అనధికారికంగా తరలిస్తూ.. అక్రమార్కులు రూ.లక్షలు గడిస్తున్నారు.

**అక్రమంగా గ్రావెల్ దందా.!** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం, రామానుజవరం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 853 లోని గుట్టను అనుమతుల పేరుతో స్వాహా చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తోలకాలను గత వారం రోజుల నుండి యధేచ్ఛగా రవాణా చేస్తున్నారు. అభివృద్ధి పనులకు అనుమతులు తీసుకొని ఇతర అవసరాలకు రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఏజెన్సీలోని సహజ సంపదపై బడా కాంట్రాక్టర్లు కన్నేసి ఈ ప్రాంతంలో ఉన్న గ్రావెల్ ను మైనింగ్ అధికారుల అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా రాత్రి పగలు అనే తేడా లేకుండా భారీ యంత్రాలతో గుట్టను తవ్వుకుంటూ వందలాది టిప్పర్లతో తరలిస్తున్నారు.

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం:-** అక్రమంగా గుట్టలను కొల్లగొడుతున్న ప్రభుత్వ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇష్టారాజ్యంగా భారీ యంత్రాలు పెట్టి వందలాది లారీలతో నిరంతరాయంగా వేలాది మెట్రిక్ టన్నుల గ్రావెల్ ను బిటిపిఎస్ యాష్ పాండ్ కు, రైల్వే ట్రాక్ కు తరలిస్తున్నారని పలువురు ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు మండలంలో 1/70 యాక్టు ఉన్నప్పటికీ కనీసం పీసా గ్రామ సభలు కూడా నిర్వహించకుండా యధేచ్ఛగా బడా కాంట్రాక్టర్లు సహజ సంపదను దోచుకోవడం పై ఆదివాసీ నాయకులు మండిపడుతున్నారు. సాంబాయిగూడెం గ్రామ సమీపంలోని పేరంటాల చెరువు అలుగు దగ్గర, పేరంటాల చెరువు సరిహద్దుల్లోని గ్రామకంఠం భూమిలో రామానుజవరం గ్రామ సమీపంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా వివిధ ప్రాంతాలలో గత వారం రోజుల నుండి గ్రావెల్ క్వారీ పెట్టి లక్షలు గడిస్తున్నారు.

**దీని వెనుక ఎవరి హస్తం ఉంది:-** మండలంలోని రామానుజవరం, సాంబయిగూడెం గ్రామాల్లోని గుట్టలు స్వాహా చేస్తూ కోట్లు గడుస్తున్నారు. సహజ సంపదను వందలాది లారీలతో గ్రావెల్ వేలాది మెట్రిక్ టన్నులను బిటిపిఎస్ యాష్ పాండ్ కు రవాణా చేస్తున్న గ్రావెల్ మాఫియా వెనకాల ఎవరి హస్తం ఉందో తెలపాలని ఆదివాసి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. గ్రావెల్ మాఫియా ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని కోట్ల రూపాయలు దండుకుంటున్నారని పలువురు మేధావులు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. పేరంటాల చెరువు అలుగు సమీపంలోని ప్రభుత్వ భూమిలో నుండి మిషనరీ పెట్టి టిప్పర్ల ద్వారా వందల మెట్రిక్ టన్నుల గ్రావెల్ ను రైల్వే లైనుకు తోలకాలు నిర్వహించడం ఏమిటని ఆదివాసీలు ప్రశ్నిస్తున్నారు. అక్రమంగా గ్రావెల్ ను తోలకాలు నిర్వహిస్తున్న మాఫియాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటి వరకు తోలకాలు నిర్వహించిన గ్రావెల్ ను రికవరీ చేయించాలని తక్షణమే క్వారీలను నిలుపుదల చేయాలని ఆదివాసి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

### రూపునేని బాలాజీ చంద్రశేఖర్ చౌదరి వర్ధంతి సందర్భంగా
## అగాపే ఆశ్రమంలో అన్నదానం




**యాడికి నవంబర్ 01 సూర్య న్యూస్** మండల కేంద్ర లోని కమలపాడు రోడ్డు,లో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో యాడికి తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బాలాజీ చంద్రశేఖర్ చౌదరి (కమ్మ బాబు) 2వ వర్ధంతిని పురస్క రించుకొని ఆయన బావ రాజు గోపాల్ నాయుడు, ఆయన అభిమానులు నవీన్ చౌదరి, (అలవకొండ చందు, ఫైబర్ నెట్) ఫిరోజ్ బాషా, కోడూరు నీలకంఠేశ్వర్ రెడ్డి, నరసింహా చౌదరి, జన వీరంతా కూడా ఆయన మీద అభిమానముతో తమ వంతుగ అగాపే



ఆశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే ఆశ్రమంలో ఉన్న వారికి బ్రెడ్లు ,జ్యూసులు, పండ్లు కూడా ఇచ్చారు. విందు ఏర్పాటు చేయడమైనది. ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

### అమరజీవి పొట్టిశ్రీరాములు కు ఘన నివాళి అర్పించిన
## మేయర్ స్రవంతిజయవర్ధన్

**నెల్లూరు నవంబర్ 01 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతి



జయవర్ధన్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ప్రజలకు ఆరాద్యులు తెలుగు ప్రజల కోసం, ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన వారు అమరజీవి పొట్టి శ్రీరాములు అని తెలియజేశారు. ఈ రోజు వారు చేసిన త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ వారికీ ఘన నివాళి అర్పించడం జరిగింది అన్నారు. యువత పొట్టిశ్రీరాములు చూపిన మార్గాన్ని ఆచరించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమం లో మేయర్ వెంట గిరిజన సంఘం చైర్మన్ బత్తిన శేఖర్, మాజీ అట్రాసిటీ సభ్యులు చౌటురు శ్రీనివాసులు, నాయకులూ సిరాజ్ ,షఫీ తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణం త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములుని
## స్మరించుకుందాం : రాయలసీమ శకుంతల

**కర్నూలు నవంబర్ 01సూర్య న్యూస్** అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములుగారి త్యాగ ఫలం, ఎంతో మంది పోరాట ఫలితంగా తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. నేడు వారి స్ఫూర్తితో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ



సందర్భంగా నిరాశ్రయ వసతి గృహంలో శుక్రవారం నాడు నిరాశ్రయుల మధ్య వసతి గృహ నిర్వాహకురాలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాయలసీమ శకుంతల అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేశారు. ఆమెమాట్లాడుతూ మనకు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడానికి పొట్టి శ్రీరాములు తన ప్రాణాలనే ప్రాణంగా పెట్టి ఈరోజు మన తెలుగు వారికి ఒక రాష్ట్రాన్ని తన ప్రాణ త్యాగం చేసి అమరజీవి పొట్టి శ్రీరాములు అందరి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలుగా మనం బలపడుతూ ఈ దేశాన్ని మరింత బలపరిచేందుకు ఎన్నో అడుగులు ముందుకు వెయ్యాలన్నారు. దేశ అభివృద్ధిలో మనవంతు పాత్ర పోషిస్తూ ముందుకు సాగాలన్నారు.

# ప్రొద్దుటూరు పట్టణంలో ప్రమాదం..?

**బాధ్యత మరచిన అధికారులు..!**

**ప్రొద్దుటూరు నవంబర్ 01 సూర్య న్యూస్** గ్యాస్ స్టాకింగ్ గోడౌన్ ఊరికి దూరంగా ఏర్పాటు చేసుకోవాలి అనేది ప్రభుత్వం నిబంధన. అయితే ప్రొద్దుటూరు పట్టణ నడబొడ్డులో శ్రీనివాస్ నగర్ లోఇండియన్ గ్యాస్ స్టాకింగ్ గోడౌన్ నడుస్తోంది. ఇదేమన్నా రహస్యమైన ప్రాంతం అంటే అది కాదు... ప్రజలు అత్యధికంగా తిరిగే ప్రధాన వీ. ఏమాత్రం చిన్న పొరపాటు జరిగిన పట్టణంలో అత్యధిక భాగం ప్రాంతం నాశనం కావడమే కాకుండా అనేకమంది మరణించే ప్రమాదం సైతం ఉన్న ప్రాంతం. అక్కడ గ్యాస్ సిలిండర్లు గోడౌన్ నిర్వహించడం చట్ట ప్రకారం తప్పు అయినా అధికారులు అదేమీ పట్టనట్లు నిలబడిపోయారు. దీపం పథకం 2 ప్రారంభం సందర్భంగా మండల రెవెన్యూ అధికారి,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మునిసిపల్ ఆసం రఘురామి రెడ్డి, కౌన్సిలర్ జిలనీ బాషా అలాగే పట్టణ ప్రముఖులు అందరు కలిసి ఏర్పాటుచేసిన సభా వేదిక సైతం గ్యాస్ గో డౌన్ అతి సమీపంలో శుక్రవారం జరిగింది. రెవెన్యూ అధికారులు కానీ అత్యంత సీనియర్ నాయకులకు కానీ సభకు విచ్చేసిన పట్టణ ప్రముఖులకు గాని వ్యాపారస్తులు గాని ప్రభుత్వ నిబంధన తెలియదా లేక తెలిసి ఏమైనా కారణాలవల్ల వాటి మీద ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా మిన్నకుండిపోయారా అనేది ఇప్పుడు ప్రొద్దుటూరు పట్టణంలో ప్రముఖంగా సాగుతున్న చర్చ. సాక్షాత్తు మండల రెవెన్యూ అధికారి ఏర్పాటుచేసిన మీటింగ్ స్టాక్ గోడౌన్ పరిధిలో జరిగింది. గతంలో ప్రజాసంఘాలు రెండు మూడు సార్లు గ్యాస్ సిలిండర్ల స్టాక్ పాయింట్ అక్కడి నుంచి పట్టణానికి దూరంగా తరలించాలని కోరుతూ ధర్నాలు కూడా చేశారు. కానీ రెవెన్యూ అధికారులకు మాత్రం అక్కడ గోడౌన్ ఉన్నట్టు కూడా తెలియనట్లు అదే గోడౌన్ వద్ద దీపం 2 పథకం ప్రారంభించారు. సంబంధిత రెవెన్యూ అధికారి సదరు గోడౌన్ ఆ ప్రాంతంలో ఉన్న విషయంపై నివేదికను జిల్లా అధికారులకు పంపాల్సిన బాధ్యత ఉంది. అలాగే ఎల్పిజి సంస్థలకు సైతం తెలపాల్సిన బాధ్యత అధికారులకు ఉంది. కానీ అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తి. ఏమాత్రం ప్రమాదం జరిగినా బాధ్యత ఎవరు తీసుకోవాలి. అధికారులా.. గ్యాస్ ఏజెంట్ల...లేక స్థానికంగా శాసనసభ్యులుగా పనిచేసినవారా..ఇలా ఎవరు ఏ పొరపాటు జరిగిన బాధ్యత ఎవరు వహించాల్సి ఉంటుంది అనే ప్రశ్నలకు అధికారులు సమాధానాలు వెతుక్కోవాల్సి ఉంటుంది. పొరపాటు జరగాలని ఎవరు కోరుకోరు. కానీ ప్రమాదకరమైన ఇటువంటి గ్యాస్ సిలిండర్ల గోడౌన్లను ఊరికి దూరంగా ఉంచి ప్రజలను సురక్షితంగా ఉండేలా చూడాల్సిన బాధ్యతను అధికారులు విస్మరించడం ఎంత మాత్రం తగదు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## మిర్యాలగూడ కి చెందిన సిరివెన్నెల రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ కు ఎంపిక పట్ల హర్షం

**మిర్యాలగూడ టౌన్ నవంబర్ 01సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణానికి చెందిన సిరి వెన్నెల శాస్త్రీయ నృత్య విభాగంలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ కు ఎంపికై శుక్రవారం హైదరాబాద్ సిసిఆర్టి క్యాంపస్ హైదరాబాద్ రాష్ట్రస్థాయిలో జరుగుతున్న కళా ఉత్సవ్ 2024 పోటీల్లో పాల్గొంటున్న సందర్భంగా డాన్స్ మాస్టర్ రాము మాట్లాడుతూ చిన్నప్పటి నుండి సిరివెన్నెలకు శాస్త్రీయ నృత్యం లో మెలికలు ఉండడంతో తల్లిదండ్రులు చిన్నప్పటి నుండి నా దగ్గర శిక్షణ తీసుకుంటూ ఈరోజు రాష్ట్రస్థాయికి ఎంపిక కావటం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సిరివెన్నెల మిర్యాలగూడలోని ఎస్.పి.ఆర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. చదువుతో పాటు ఇటు నృత్యం పై మక్కువ పెంచుకొని ఇంకా ఎన్నో అవార్డులు సాధించాలన్నారు.




## డి.ఎస్.సి పరీక్ష కొరకు ఉచిత భోజన మరియు వసతి సౌకర్యములతో కూడిన మూడు నెలల శిక్షణ

**పాడేరు నవంబర్ 01 సూర్య న్యూస్:** ఎస్సీ, ఎస్టీ అభ్యర్థు లుకు -ఉచిత రెసిడెన్షియల్ డీఎస్సీ శిక్షణకు స్క్రీనింగ్ పరీక్ష తేది.10.11.2024 న జరుగునాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ శాఖ, అమరావతి వారి ఉత్తర్వుల మేరకు, రాష్ట్రము లో షెడ్యూల్డ్ కులముల మరియు షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు డి.ఎస్.సి పరీక్ష కొరకు ఉచిత భోజన మరియు వసతి సౌకర్యములతో కూడిన మూడు నెలల పాటు శిక్షణ పొందుటకు ఆన్లైన్ పోర్టల్స్ లో నమోదు చేసుకున్న అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష తేది 03-11-2024 కు బదులు తేది: 10-11-2024 నిర్వహించబడునని ఒక ప్రకటనలో తెలియజేయడమైనది.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి విశాఖలో ఘన స్వాగతం

### పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికిన ప్రజా ప్రతినిధులు, అధికారులు

**విశాఖపట్నం నవంబర్ 01సూర్య న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విశాఖపట్టణం ఎయిర్ పోర్టులో రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం ఉదయం వాయు మార్గం ద్వారా విశాఖ పట్నం అంతర్జాతీయ విమానాశ్రయానికి 11:20 గంటలకు ముఖ్యమంత్రి చేరుకున్నారు. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గణబాబు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డీసీపీ డి. మేరీ ప్రశాంతి, ఆర్డీవో పి. శ్రీలేఖ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా 11:35 గంటలకు ఎయిర్ పోర్టు నుంచి ముఖ్యమంత్రి శ్రీకాకుళం పయనమయ్యారు.




## అధికారులో స్పందన లేదు అక్రమాలపై చర్యలు లేవు..!

**విశాఖపట్నం/గోపాలపట్నం సెప్టెంబర్ 01సూర్య న్యూస్** జీవీఎంసీ జోన్8,95,97, కృష్ణరాయపురం,చిన్నముసిడివాడ, సచివాలయం సంఖ్య: 499,507, లో అనాధికారిక అక్రమ నిర్మాణాలు జరిగాయి, వీరి నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించి,లక్షల రూపాయలు ముడుపులు తీసుకున్నారు అని స్థానికులు వాదన,పది అడుగుల రోడ్లో లేని ఈ ప్రాంతంలో బహులంతస్తుల, అధిక యూనిట్లు గలిగి అదనపు అక్రమ నిర్మాణంలో జరగడం స్థానికులను కలవరపెట్టే అంశంగా మారింది టౌన్ ప్లానింగ్ జెడ్.సి,ఏసిపి,టిపిఓ,ప్రధాన పాత్రలు పోషిస్తున్నారని, ఫిర్యాదులు ఇచ్చినప్పటికిని స్పందించకుండా,లంచాలు ఇచ్చిన బిల్డర్లకు సలాం కొడదు, అక్రమ నిర్మాణంలో కొమ్ముకాస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేస్తున్నారు, ఇప్పటికే జోన్8 లో అనేకమైన ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయి, స్పందన ఫిర్యాదులు వచ్చిన,ఆర్టిఏ, ఫిర్యాదు వచ్చిన, వీరిలో ఎటువంటి స్పందన ఉండదు,అవినీతికి సహకరిస్తున్నారనే అవయోగాలు జోనెట్లో ఉన్నాయి,జీవీఎంసీ కమిషనర్, సీసీపి, డీసీపీ, ఉన్నారు అని చెప్పుకోవడం తప్పించి వీరికి ఫిర్యాదు చేసిన ఎటువంటి స్పందన లేదంటే కూటమి ప్రభుత్వంలో అధికారులు తీరు ఎలా ఉందో, ప్రజలు గమనిస్తూనే ఉన్నారు, అవినీతిపరులకు మేలు చేయడంలో ఈ అధికారులు సహకరిస్తున్నారే గాని, అక్రమాలను ఆపాలని వీరు ప్రయత్నం ఏ మటుకు లేదని స్థానికులు అధికారులపై మండిపడు తున్నారు. ఉన్నతాధికారులే నిమ్మకు నీరు ఎట్టినట్టు వ్యవహరిస్తే, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజలు రోడ్ల మీదకు రావాల్సి ఉంటుంది అని, అవినీతి నిర్మాణాలు వలన ప్రజలు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారని,అధికారులకు సూటిగా ప్రజలు ప్రశ్నిస్తున్నారు,ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ ఈ అక్రమ నిర్మాణాలపై సహకరించిన అధికారులపై శాఖ పరిమళ చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా,ప్రభుత్వానికి సహకరించాలని,అధికారులను స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## పంచాయతీ సెక్రెటరీ గోపాల్ ని సన్మానించిన జనసేనపార్టీ నాయకులు

**పామిడి నవంబర్ 01 సూర్య న్యూస్** పామిడి పట్టణానికి నూతనంగా వచ్చిన పంచాయతీ సెక్రెటరీ గోపాల్ నీ శుక్రవారం పంచాయతీ కార్యాలయం నందు జనసేన పార్టీ నాయకులు సన్మానించారు అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పామిడి అభివృద్ధి ధ్యేయంగా పెట్టుకుని ఎవరికి ఎక్కడ ఎన్ని ఇబ్బందులు గురిచేసిన నా రూటే సపరేటు అభివృద్ధిపరంగా మామిడి పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం పనిచేస్తున్నారు అదేవిధంగా ఎన్నడూ లేనటువంటి ట్రాఫిక్ ని నియంత్రించడానికి రోడ్డు వెడల్పుని చేయించి డ్రైనేజీ సమస్యలు తొందరగా పరిష్కరించే విధంగా ఆయన దగ్గరుండి అభివృద్ధి వైపు ముందుకు సాగించడం జరుగుతున్నది చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొట్టాల సూర్యనారాయణ, వడ్డే రాము, నక్కల రామాంజనేయులు, వీర ప్రతాప్, గుల్యాపాలెం నాగేంద్ర, శివ,నక్కల నవీన్ ,రవితేజ, ధనుంజయ, సందీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# దీపం 2.0 పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### అర్హులందరికీ సూపర్ సిక్స్ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**కాకినాడ బ్యూరో జగ్గంపేట నవంబర్ 01సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన దీపం 2.0 పథకాన్ని జగ్గంపేట ఎమ్మార్వో కార్యాలయం వద్ద జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు నెరవేర్చడానికి దీపావళి నుండి దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు పథకాన్ని ప్రారంభించామని దీనికి ప్రతి నాలుగు నెలలకు ఒకసారి మీరు సిలిండర్ బుక్ చేసుకుని ఉచితంగా తీసుకోవచ్చని అన్నారు. ముందుగా సిలిండర్ కు మనం డబ్బులు కడితే మనకు తర్వాత బ్యాంక్ అకౌంట్ లో ఆ డబ్బులు పడతాయని అంటున్నారు. దీనిని ఒక అధికార పార్టీ ఎమ్మెల్యే అయినా నేను దీనిని వ్యతిరేకిస్తున్నానని డబ్బులు కట్టకుండానే సిలిండర్లు అందించే విధంగా చర్యలు తీసుకునే విధంగా ముఖ్యమంత్రి కి తెలియజేస్తానని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఇప్పుడు దీపం పథకం, తరువాత ఉచిత బస్సు, డిసెంబర్ లో నిరుద్యోగ భృతి, సంక్రాంతికి ఆడబిడ్డ నిధి, ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యేసరికి తల్లికి వందనం అన్ని పథకాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని ఎమ్మెల్యే ఏ నెహ్రూ అన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మల్లిశాల వద్ద 225 ఎకరాలతో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, అత్తులూరి నాగబాబు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, కామినేని జయశ్రీ, బచ్చుల సుదీర్, ఎమ్మార్వో, ఎం డి ఓ, అధికారులు, సర్పంచులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.





## కొలుకుంటున్న బాంబు దాడిలో గాయపడిన క్షతగాత్రులు

**పెడన నవంబర్ 01 సూర్య న్యూస్:** పంట పొలాల్లను అడవి పందుల బెడద నుండి కాపాడుకునే ప్రయత్నం లో నాటు బాంబుతయారీ లో ప్రమాదవశాత్తు ఒక బాంబు పేలడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఇద్దరికీ బలమైన గాయాలు కాగా, ఒకరి కి స్వల్పగాయం అయింది. ముగ్గుర్నీ బందరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన గురువారం కృత్తివెన్ను మండలంలోని నిడమర్రు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు నిడమర్రు గ్రామంలో ఉప్పుటేరు కాలువ గట్టు మీద పూరి పాకలో నడకుదుటి వెంకన్న, కర్రి నాగమల్లేశ్వరరావు, కర్రి శివ అనే ముగ్గురు నివాసముంటున్నారని, వీరు పంట పొలాల్లను అడవి పందులు వచ్చి నాశనం చేస్తున్నాయని, వాటిని చంపేందుకు నాటు బాంబు తయారీ చేస్తుండగా ప్రమాదవశాత్తు పేలడంతో ముగ్గురికి గాయాలయ్యాయి అన్నారు. బందరు డీఎస్పీ ఎస్ కె సుభానీ ఆధ్వర్యంలో క్లూస్ టీమ్ ను రప్పించి, పోలీసు జాగిలాలు తో చుట్టుపక్కల ప్రాంతాల ను పరిశీలించారు. క్షతగాత్రులో కర్రి నాగభూషణం కు ఒక కాళ్ళు బలమైన గాయం కావటంతో డాక్టర్ లు డ్రెస్సింగ్ చేసి కట్టుకట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఏ పైడి బాబు తెలిపారు.



## షేక్ రాజా సాహెబ్ హాస్పిటల్ కు మహర్దశ

### డాక్టర్ శాంతి కిరణ్ తో చర్చిస్తున్న ప్రత్తిపాటి శ్రీధర్

**విజయవాడ నవంబర్ 01 సూర్య న్యూస్** కొత్తపేటలోని షేక్ రాజా సాహెబ్ ప్రభుత్వ వైద్యశాలకు మహర్దశ వచ్చింది. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటుతో రోగులకు



మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. పశ్చిమ ప్రభుత్వాసుపత్రులలో పెద్దదైన షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రి . 30 పడకల సామర్థ్యం మాత్రమే కలిగి ఉంది. ఈ హాస్పిటల్ రోజు రోజుకి రోగుల తాకిడి ఎక్కువై ఇబ్బందికర వాతావరణం లో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. డెవలప్మెంట్ కమిటీ సభ్యులు గా ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ శుక్రవారం ఆస్పత్రుని సందర్శించి సూపరింటెండెంట్ డాక్టర్ శాంతి కిరణ్ తో అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. రాజా సాహెబ్ ఆసుపత్రిని ఆనుకుని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కుడా ఉపయోగించుకొని 30 పడకల ఆసుపత్రిని 100 పడకల సామర్థ్యం ఉన్న ఆస్పత్రిగా తీర్చిదిద్దాలని ఆలోచిస్తున్నారు. అతి త్వరలో మరోసారి సమావేశం ఏర్పాటు చేసి ఆసుపత్రిని అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అఖండ మెజార్టీతో గెలిపించాలి

### మాజీ సైనిక సంఘం అధ్యక్షులు మోటూరి శంకర్ రావు

**విజయవాడ నవంబర్ 01 సూర్యన్యూస్** తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మాజీ సైనిక సంఘం అధ్యక్షులు మోటూరి శంకర్ రావు మాట్లాడుతూ కృష్ణా గుంటూరు పట్టభద్రుల శాసనమండల అభ్యర్థిగా కూటమి ప్రభుత్వం బలపరిచిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని అఖండ మెజార్టీతో గెలిపించా లని కోరారు. 15 సంవత్సరాలు సర్వీస్ చేసిన ప్రతి మాజీ సైనికులు కూడా, శాసనమండలి ఎన్నికలకు ఓటు వేయడానికి అర్హుడు కావున, ప్రతి ఒక్క మాజీ సైనికులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జీవో నెంబర్ 57ı 2001 ప్రకారం మాజీ సైనికులు అందరూ తమ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ప్రకారం ఓటు హక్కును వినియోగించుకుని కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా ని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆలపాటి రాజా ని గెలిపించుకోవడం ద్వారా మన మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించుకునే వీలుంటుంది కావున మన సమస్యలు పరిష్కరించే మనిషిని మనం గెలిపించుకోవాలి అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే మాజీ సైనికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయటం జరిగిందని, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో వై.రమేష్ కుమార్ (మాజీ సైనికుల సంఘం ప్రధాన కార్యదర్శి) ముమ్మినేని గోపాలకృష్ణ (కృష్ణా జిల్లామాజీ సైనికుల సంఘం అధ్యక్షులు)ఐ. రత్న ప్రసాద్ (తెనాలి జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు)పాలేటి రాంబాబు( అఖిలభారత పూర్వ సైనిక సంఘం అధ్యక్షులు)తిరుపతిరావు,వి.ఆదినారాయణ సైనిక సంగం సభ్యులు పాల్గొన్నారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సామినేని ఉదయభాను

**ఎన్టీఆర్ బ్యూరో సెప్టెంబర్ 01 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణం అప్సర థియేటర్ రోడ్డు మరియు బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు నివాళులర్పించే కార్యక్రమం నందు ముఖ్య అతిథిగా పాల్గొని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూల మాలలు వేసి జనసేన నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళు లు అర్పించిన జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ దేశంలో ఒక ప్రత్యేక స్థానం పొందింది మాట్లాడే భాషా ఆధారంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కోసం పోరాటం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆలోచన ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది, ఆంధ్రప్రదేశ్ కు మద్రాసు రాష్ట్ర రాజధానిగా ఉన్న సమయంలో తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలనే దీక్షతో అమరజీవి పొట్టిశ్రీరాములుగారు 50 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు త్యాగంచేయడంతో దాని ఫలితంగానే తెలుగు మాట్లాడే ఆంధ్ర రాష్ట్రాన్ని ది 01.11.1956 నాడు ప్రత్యేక రాష్ట్రంగా కేంద్రం ప్రకటించింది. అమరజీవి పొట్టి శ్రీ రాములు ఎప్పటికీ ఆంధ్ర రాష్ట్ర ప్రజల మనసులలో చిర స్థాయిగా గుర్తుండిపోయే మహోన్నత వ్యక్తి అని ఆయన త్యాగానికి జ్ఞాపకార్థంగా రాష్ట్రములోని నెల్లూరు జిల్లాకు ఆయన పేరు పెట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.



# ఇష్టంతో చదివితే కష్టం కాదని నైపుణ్యత సాధించవచ్చు

### సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు

**గోపాలపురం నవంబర్ 01 సూర్య న్యూస్:** ఇష్టపడి చదివితే విద్య కష్టం కాదని ప్రముఖ సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి కృషి పట్టుదలతో నైపుణ్యత తో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అన్నారు. శుక్రవారం మండలంలోని రాజంపాలెంలో గోపాలపురం మండలం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో "డా. బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల" జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజంపాలెం ,ప్రముఖ సైకాలజిస్ట్, డాక్టర్. ప్రత్యూష సుబ్బారావు విద్యార్థులకు "కెరియర్ గైడెన్స్ మోటివేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగా జిల్లా నియంత్రణ కమిటీ, విద్యా నిధి చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చదువుకునే విద్యార్థులకు ఈ కెరీర్ గైడెన్స్ క్లాసులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, రామచంద్ర రెడ్డి ఆశయాల మేరకు మానవత విద్యకు ప్రాధాన్యత ఇవ్వ టం జరుగుతుందని అన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపు ణులు,సైకాలజిస్ట్, డాక్టర్. ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న అంతర్గత శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మనంఅ స్థాయి కి చేరాలంటే మారాలని అన్నారు. చిన్నచిన్న ఇబ్బందికరమైన అలవాట్లు, దృక్పదాలు, నమ్మకాలు, ఆలోచనలు మార్చుకోవాలని సూచించారు. విజేతలెవ్వరూ వేరే పనులు చేయరు. చేసే పనులను వేరుగా చేస్తారు అన్నారు. శ్రమ నీ ఆయుధమైతే, విజయం నీ బానిస అవుతుందని అన్నారు. సామాన్య కుటుంబాల నుండి శక్తివంతంగా మారిన అనేకమంది విద్యార్థుల చరిత్రలను, వ్యక్తిత్వాలను విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం వెలుగు స్కూల్ ప్రిన్సిపల్ తాళ్లూరి ఉమాదేవి, ఉపాధ్యాయులు, మానవత చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు, అధ్యక్షులు పప్పు సత్య కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాపాక ఫణి కిషోర్, ట్రెజరర్ గడా జోగేంద్ర ప్రసాద్, ఈసీ నెంబర్లు జుత్తుగ సూర్య చంద్రం, ఎలిపే నాగేంద్ర, ముద్దన మురళి, గడా దుర్గారావు రిటైర్డ్ హెచ్ఎం మరియు సైకాలజిస్ట్, రాజంపాలెం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, కాకర్ల సూర్యప్రకాశరావు, గుదే శ్రీనివాస్ ఎస్ఎంసి చైర్మన్, నందమూరి పెద్ద సుబ్బారావు, వైష్ణపు వెంకటేశ్వరరావు, సిఆర్పి కొయ్య నాగరాజు, మానవతా సభ్యులు, మద్దాల నాగేశ్వరరావు, యడవల్లి .గంగరాజు, కుకునూరి రాముడు, వీరభద్రం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# గ్రామీణ శ్రమానుభవ శిబిరం

**జగ్గయ్యపేట నవంబర్ 01 సూర్యన్యూస్** పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో" గ్రామీణా పని అనుభవ కార్యక్రమం"లో భాగంగా సోమవారం బాపట్ల



వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామ చిత్ర పటాన్ని ప్రదర్శించారు. కెవికె గరికపాడు శాస్త్రవేత్తలు,గ్రామ సర్పంచ్ జ్యోతి,,ఎఓసి గోపాల్ రావు ,గ్రామ సచివాలయం, రైతు సేవ కేంద్ర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో సమస్యలు, పంట సరళి, రైతుల సమస్యల పై ఈ కార్యక్రమం లో ప్రదర్శించారు. ఈ చిత్ర పటాన్నిపోగ్రాం కొఆర్డినెటర్ అచ్యుతరాజ్,. సీతా రామబాబు,టిఓటి వెంకటరెడ్డి రైతులకు వివరించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రొద్దుటూరు నవంబర్ 01 సూర్య న్యూస్** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి తెలుసుకొని ఆరోగ్య సిబ్బందికి సహకరిస్తూ సిబ్బంది సలహా సూచనలు పాటించి జ్వరాలు రాకుండా చూసుకోవాలి అని శుక్రవారం




సోములవారి పల్లె పంచాయతీ లోని సుబ్బారావు కొట్టాల ఈశ్వర రెడ్డి నగర్ లో చేపట్టిన డ్రైడే ఫ్రైడే కార్యక్రమం లో పాల్గొన్న సందర్భంగా జిల్లా మలేరియా అధికారి శ్రీమతి మనోరమ పై విదంగా పేర్కొన్నారు. ఏయంఓ వెంకట రెడ్డి మాట్లాడుతూ దోమకాటు వల్ల మలేరియా డెంగీ చికెన్ గునియా జ్వరాలు వస్తాయి దోమలు పెరగకుండా ఉండాలి అంటే వాటిని లార్వా దశ లోనే లేకుండా చూడాలి వారం వారం డ్రై డే ఫ్రై డే ప్రతి ఒక్కరూ పాటించాలి దోమ కాటు కు గురి కాకుండా దోమతెరలు వాడాలని అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రొద్దుటూరు మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటి బయట ఇంటిలోపల పరి శుభ్రత పాటించాలి నీటితోట్లు, పాత టైర్స్,పారవేసిన కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ టీ గ్లాసులు, పై కప్పు లేని నీటి టాంకులు, వృధా గా ఉన్న రోళ్లు, ఫ్రైడ్జ్ బయట కూలర్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి అని తెలిపారు. ఈ ఏ యం ఓ వెంకట రెడ్డి సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ కార్యక్రమంలో సీ హె చ్ ఓ కృష్ణమ్మ సూపర్ వైజర్ బి ఏ వరప్రసాద్ సీ హె చ్ ఓ శిరీష హెల్త్ అసిస్టెంట్ లు సుబ్బయ్య శ్రీనివాస్ ఏ యన్ యం ఉమారాణి ఆశా కార్యకర్తలు శివ జ్యోతి వరలక్ష్మి భాగ్యమ్మ ప్రసన్న స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హౌసింగ్ ఏఈ పై చర్యలు తీసుకోవాలి

**వసూలు చేసిన సొమ్ము తిరిగి ఇప్పించాలని మాజీ మంత్రి కి వైస్ ఎంపిపి సోనే పిర్యాదు**

**శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం మాజీ మంత్రి**

**పాడేరు నవంబర్ 01సూర్య న్యూస్:** పెదబయలు మండల హౌసింగ్ ఏఈ అక్రమాలకు పాల్పడుతున్నారని, అక్రమ దందా చేసిన సొమ్ము తిరిగి ఇప్పించాలని కోరుతూ



పెదబయలు మండల వైస్ ఎంపీపీ సోనే శుక్రవారం పాడేరు లో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ నీ కలిసి లిఖిత పూర్వకంగా పిర్యాదు ఇచ్చారు. హౌసింగ్ ఏఈ అక్రమాలకు పాల్పడుతు ఒకొక్క హౌసింగ్ లబ్ధిదారుల నుండి రూ 5000/- . వసూలు చేస్తున్నారని ఆరోపించారు. నిరుపేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు మానసిక క్షోభకు గురి చేస్తున్నారని, అక్రమాలకు పాల్పడిన హౌసింగ్ ఏఈ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ సందర్భం గా మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు స్పందిస్తూ విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని, పి వి టీ జి లకు హౌసింగ్ పథకం ద్వారా రూ2,39,000/-ఇస్తున్నామని , నాన్ పివిటీజి చెందిన వారికి రూ 1,80,000/- రూ ఇస్తున్నామని, గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం లో ఎవరికి ఇల్లు ఇవ్వలేని దుస్థితి..ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తున్నామని 2014-19 సం. టీడీపీ అధికారం లో ఉన్నపుడు గృహానికి పివిటిజి లకు అదనం గా లక్షా రూపాయలు ఇచ్చారని, నాన్ పివిటిజి లకు రూ 75000/- ఇచ్చే వారని, మళ్ళీ 2014-19 మాదిరిగా పెంచాలని ప్రజలు కోరుతున్నారని, ఇది ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సొనే, పాంగి దన్ను, కొర్ర, సుబ్బారావు, వంతల, పండన్న, కొర్ర మోష్య, పాంగి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ల అందజేత

**జగ్గయ్యపేట నవంబర్01 సూర్యన్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీపం 2 పథకంలో భాగంగా దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను చిల్లకల్లు



రోడ్డులోని ఎచ్ పీ గ్యాస్ కంపెనీ వద్ద శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్,శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు కొండంత అండగా, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా ఎన్టీఆర్ నిలిస్తే ఆయన బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పయనిస్తూ ఆంధ్రప్రదేశ్ ని పేదరికం లేని రాష్ట్రంగా నిలిపేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్నారని అన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నా ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేయడం మహిళా సంక్షేమం, గౌరవం, భద్రత, ఎదుగుదల పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి ని తెలియచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, నూకల కుమార్ రాజా, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కట్టా వెంకట నరసింహారావు, గింజుపల్లి రమేష్, కానూరి కిషోర్, గడ్డం హుస్సేన్, ధూళిపాళ్ల లక్ష్మణరావు, కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్, పూసల పుల్లారావు,దువ్వాల రామకృష్ణ,మీసాల చిట్టిబాబు, నోముల రఘు, కాకులపాటి కృష్ణమోహన్, నూకల బాలకృష్ణ, ప్రకాష్, కళ్యాణం సూర్యప్రకాశ్, చిలుకూరి కార్తీక్, పసుమర్తి మహేష్, నాయిని రజిని, పితాని శ్రీనాథ్ మరియు జనసేన నాయకులు షౌకత్ అలీ, ఈమని కిషోర్, మోసిన్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్క చెల్లెమ్మలకు దీపావళి కానుక

**సూపర్ సిక్స్ అమలుతో విపక్షం ఆరోపణలకు చెక్...ప్రతి నాలుగు నెలలకో సిలెండర్ బుక్ చేసుకోవచ్చు**

**సిలిండర్ ఇంటికి చేరిన 48 గంటలలో లబ్ధిదారులుసబ్సిడీ అకౌంట్ లో జమ అవుతుంది**

**అమరజీవి పొట్టి శ్రీరాములు కి ఘన నివాళులు:ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**నెల్లూరు/ కోవూరు నవంబర్01 సూర్య న్యూస్ :**







అక్క చెల్లెమ్మలకు ఉచిత సిలెండర్ల యివ్వడం ద్వారా చంద్రబాబు నాయుడు మహిళా సాధికారతకు శ్రీకారం చుట్టారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు మండల కార్యాలయ ఆవరణలో ఉచిత సిలెండర్ల పంపిణి కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ప్రాణ త్యాగం చేసి తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం సాధించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ఖజానా పై 2 వేల 684 కోట్ల రూపాయల భారం పడుతున్నా.. పేద మధ్య తరగతి వర్గాలకు ఆర్థికంగా అండగా నిలవాలన్న ఉద్దేశంతోనే చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలను అమలు చేసే కార్యక్రమంలో భాగంగా అక్క చెల్లెమ్మలకు దీపావళి కానుకగా ఉచిత సిలెండర్లు అందచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు కోటి 55 లక్షల మంది ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం ద్వారా లబ్ది పొందుతారన్నారు. పొదుపు సంఘాల ద్వారా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు మహిళా సాధికారతకు కృషి చేశారన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు 1999లో దీపం పథకాన్ని ప్రారంభించి అప్పట్లో దీపం పథకం ద్వారా పేద కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించారన్నారు. 25 ఏళ్ల తర్వాత అదే సంకల్పంతో దీపం 2 పథకాన్ని ప్రారంభించి గ్యాస్ ధరలు పెరిగిన నేపథ్యంలో ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందచేసి పేదలకు ఆదుకుంటున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన దీపం-2 పథకం ద్వారా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ దీపం 2 లబ్దిదారులు ఏడాదికి మూడు విడతలుగా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందవచ్చున్నారు. మొదటి ఉచిత సిలిండర్ మార్చి 31, 2025 తేదీ వరకు బుక్ చేసుకోవచ్చని రెండవ సిలిండరు 31 జూలై 2025, వరకు మూడవ సిలిండర్‌కు 30 నవంబరు 2025 తేదీ వరకు బుకింగ్ చేసుకోవచ్చని దీపం 2 విధి విధానాలను ఆమె ప్రజలకు వివరించారు. గ్యాస్ సిలిండర్ ఇంటికి చేరిన 48 గంటలలో లబ్ధిదారులు సిలిండర్ కు చెల్లించిన డబ్బులు తిరిగి మీ ఖాతాలలో జమ అవుతాయన్నారు. అనంతరం లబ్దిదారులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గ్యాస్ సిలెండర్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు తహసీల్దార్ నిర్మలానంద బా, డిప్యూటీ తహసీల్దార్ నాజర్, ఎంపిడిఓ శ్రీహరి రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, కోవూరు టిడిపి అధ్యక్షులు మల్లారెడ్డి, ఎంపిపి తుమ్మల పార్వతి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎంపిపి వెంకటరమణమ్మ, వేగూరు సర్పంచ్ అమరావతి, అశోక్ రెడ్డి, బాలరవి, చెరుకూరు మహేష్, లక్ష్మి నరసింహ రెడ్డి, సాలూరి వెంకటేశ్వర్లు, అన్నెం వంశీకృష్ణ, జహంగీర్,జమీర్, ఫిరోజ్, నాగరెడ్డి హరి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో కూడా

# ముందుండాలి

**జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్**

**ప్రొద్దుటూరు నవంబర్ 01 సూర్య న్యూస్** భారత ప్రజాతంత్ర యువజన సమైక్య 44 వ ఆవిర్భావన దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలోని మునిసిపల్ అనిబిసెంట్




మైదానంలో క్రికెట్ ఆటల పోటీలు నిర్వహించారు. క్రికెట్ ప్రారంభించడానికి వచ్చిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ విద్యార్థులు ను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాక క్రీడ రంగాల్లో ముందుండాలి ఆటలు ఆడటం వలన విద్యార్థులు మేదస్సు, శరీరము ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటాయి. క్రీడా స్ఫూర్తి పెరగాలి. క్రీడలు ఆడటం వలన ఉద్యోగ అవకాశాలు కూడా వస్తాయి. అని అన్నారు. ఈ క్రికెట్ పోటీలలో నిర్వహణలోడివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్, సురేష్, కృష్ణ జయరాజ్, సోహేల్, క్రికెట్ జట్లు పాల్గొన్నారు.

## బీజేపీ సంస్థగత నిర్మాణం, కార్యశాల కొరకు

# సభ్యతనమోదు చేయాలి

**పాడేరు నవంబర్ 01సూర్య న్యూస్:** బీజేపీ సంస్థగత నిర్మాణం, కార్యశాల కొరకు సభ్యత నమోదు చేయాలని బీజేపీ జిల్లా సంస్థగత ఎన్నికల అధికారి పుట్టా. గంగయ్య



కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. పాడేరు మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో బీజేపీ సంస్తాగత నిర్మాణం ,మరియు కార్యశాల కొరకు రాష్ట్ర, జిల్లా, మండల పరిధి వారితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యతిధిగా రాష్ట్ర బీజేపీ సంస్థగత ఎన్నికల అధికారి పాక సత్యారాయణను నియ మించిన జిల్లా అధికారి పుట్టా. గంగయ్య మరియు మట్టం. శాంతికుమారి పాల్గొని ప్రతి మండలంలోగల ప్రతి బూత్ కమిటీ వేసి శక్తి కేంద్ర ఇంచార్జి నిమించి మండలం కమిటీ వేయాలని చెప్పడం జరిగింది. ఆ తరువాత మండలం కమిటీ ధ్వారా జిల్లా అధ్యక్షులుఎన్నిక చేయాలనీ ఈ పని వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమనికి బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పాంగి. రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా. రామకృష్ణ, జిల్లా సభ్యత్వం ప్రముఖ్ శరభ వేమన బాబు, పాడేరు అసెంబ్లీ కన్వినర్ కూడా. కృష్ణారావు, అరకువాలీ అసెంబ్లీ కన్వినర్ శెట్టి .రాజు మరియు ముఖ్యమైన నాయకులు లకే. భాస్కర్, మినుముల. గోపాల్ పాత్రుడు, నాందోలి. ఉమామహేష్, అరకువాలీ మరియు పాడేరు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ చేసిన సచివాలయం సిబ్బంది

**విడవలూరు నవంబర్ 01 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం వావిళ్ళ గ్రామంలో పెన్షన్ కార్యక్రమం మొదలుపెట్టారు ఆనందం వ్యక్తం చేసిన పెన్షన్ దారులు మాకుచెప్పిన వెంటనే పెన్షన్ అందించినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకిఅలాగే కోవూరు



ఎమ్మెల్యేకి వేమిరెడ్డి ప్రశాంతి ధన్యవాదాలు తెలుపుతున్నాము అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శీను,ఆర్.ఎస్.కె చరణ్ బాబు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 01 సూర్య న్యూస్** నందిగామ పట్టణం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు



అందజేస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం ఎనిమిదవ వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో కలసి పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు స్వయంగా అందజేసారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు నిరాశ్రయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాగానే పింఛను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంపు చేయడం పింఛన్లు ప్రతినెల మొదటి తారీకునే అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీకి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. మొదటి రోజునే నూరు శాతం పింఛన్ల పంపిణీకి కృషి చేయాలని సంబంధిత సచివాలయ సిబ్బందికి తంగిరాల సౌమ్య సూచించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి ఆలస్యం లేకుండా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయిస్తున్నట్లు స్పష్టం చేసారు.

# దీపం పథకం 2ఉచిత సిలిండర్స్ పంపిణి

**మంత్రాలయం నవంబర్ 01 సూర్య న్యూస్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రాలయం టౌన్ లోని సూపర్ సిక్స్ హామీలో భాగంగా శుక్రవారం దీపం-2 పథకం ఉచిత గ్యాస్ సిలిండర్లను శుక్రవారం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకూడదని వాళ్ల ఎదుగుదలకు మొదటి అడుగు వంట గదిలోనే పడాలని ఆ రోజు ఎన్నికల హామీగా నారా చంద్రబాబునాయుడు, మరియు పవన్ కళ్యాణ్ మహిళా సాధికారత కోసం వంట ఇంటిలోనే మార్పు రావాలని ఈ మహాశక్తి పథకానికి నాంది పలికారు అని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో మంత్రాలయం ఎమ్మార్వో రవి,ఆర్ఐ,మంత్రాలయం మాజీ జెడ్పిటిసి ఆర్.లక్ష్మయ్య ,మంత్రాలయం టౌన్ నాయకులు వరదరాజు ,అశోక్ రెడ్డి ,గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ బిబి జాను ,మహమ్మద్ సలీం పాల్గొన్నారు. డీసీ తిమ్మప్ప, ఎంపిటీసీ మేకల వెంకటేష్,%ంఎ% చైర్మన్ నరసింహ,నరసింహ, రాజన్న,రాఘవేంద్ర, బీమన్నా, దాసు,మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# గ్రామీణ శ్రమానుభవ శిబిరం



**జగ్గయ్యపేట నవంబర్ 01 సూర్యన్యూస్** పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో" గ్రామీణా పని అనుభవ కార్యక్రమం"లో భాగంగా శుక్రవారం బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామ చిత్ర పటాన్ని ప్రదర్శించారు.కెవికె గరికపాడు శాస్త్రవేత్తలు,గ్రామ సర్పంచ్ జ్యోతి,ఎఓసి గోపాల్ రావు ,గ్రామ సచివాలయం, రైతు సేవ కేంద్ర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో సమస్యలు, పంట సరళి, రైతుల సమస్యల పై ఈ కార్యక్రమం లో ప్రదర్శించారు.ఈ చిత్ర పటాన్నిపోగ్రాం కొఆర్డినెటర్ అచ్యుతరాజ్,.సీతారామబాబు,టిఓటి వెంకటరెడ్డి రైతులకు వివరించారు.

# నవంబర్ 4 న గోదావరి హారతికి ఏర్పాట్లు

**కొవ్వూరు నవంబర్ 01 సూర్య న్యూస్ :** మండలంలో ఉన్న కొవ్వూరులో గోష్పాద క్షేత్రం లో ఉన్న గోదావరి ఒడ్డున నవంబర్ 4వ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క



దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అఖండ గోదావరి హారతి కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలని కొవ్వూరు ఆర్డీవో సుస్మిత రాణి అన్నారు ఈ సందర్భంగా గురువారం నాడు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో గోదావరి హారతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ అన్ని రకాల శాఖ అధికారులు సమన్వయంతో శాఖల వారిగా కేటాయించిన సమస్యల ఏర్పాట్లను నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు .

# పేద ప్రజల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం- ఎమ్మెల్యే కాలువ

**రాయదుర్గం నవంబర్ 01సూర్య న్యూస్** పట్టణంలోని 17వ వార్డులో అర్హులైన లబ్ధిదారులకు దీపం పథకం-2 కింద ఉచిత అంత గ్యాస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



హాజరై ప్రసంగించిన ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు.ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రతి ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్లు చేయబడుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్డీఏ ప్రభుత్వం అన్నారు .పేద ప్రజల సంక్షేమం తో పాటు రాష్ట్ర సర్వోన్నత అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం ముందస్తులో. ఉందన్నారు. ప్రజాసేవకై అధికారులు నాయకులు అండగా ఉండి, ప్రజా సమస్య పరిష్కార ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.ఈ విద్యా సంవత్సరంలో తల్లికి వందనం పథకం కింద ప్రతి ఒక్క విద్యార్థికి 15000 రూపాయలు ఆర్థిక సహాయం అందించేందుకు బాధ్యత వహిస్తామన్నారు.రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో869 కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రాయదుర్గం పట్టణలో అర్థాంతరంగా ఆగిపోయిన ప్రధాన మూడు రైల్వే బ్రిడ్జి నిర్మాణాలు పూర్తి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు చొరవ తీసుకున్నట్లు తెలిపారు.పట్టణంలోని ప్రజలకు సురక్షిత తాగునీరు, మురికివాడలో సీసీ రోడ్డు కాలువల ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అనంతపురం జిల్లాలో 2,49,000 అర్హులైన కుటుంబాలకు ఉచిత గ్యాస్ పంపిణీ జరుగునున్నట్లు తెలిపారు.రాయదుర్గం నియోజకవర్గం లోదీపం పథకం-2 కింద 40 వేల మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగశాల టంకశాల హనుమంతు శంకర్ పట్టణ అధ్యక్షులు నాగరాజు పోరాళ్ల పురుషోత్తం వెంకటేశ్వర తిప్పేస్వామి మరిఅన్న గ్యాస్ కృష్ణ మున్సిపల్ కమిషనర్ దివాకర్ ఎమ్మార్వో నాగరాజు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ యాప్ సర్వర్ మొరాయింపు

**చిలమత్తూరు నవంబర్ 01సూర్య న్యూస్ :** పండుగ పూట ఇదేమి ఖర్మ అని అసహనం వ్యక్తం చేస్తున్న పెన్షన్ లబ్ధిదారులు రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం శు




క్రవారం ఉదయం 6 గంటలకే ప్రారంభం కాగా పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ చేయు యాప్ ఉదయం సుమారు 8 గంటల నుండి మొరాయించడంతో వృద్ధులు మరియు వికలాంగులు ఇతర పెన్షన్ దారులు పెన్షన్ కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది . సర్వర్ ప్రాబ్లమ్ తో ఉదయం నుండి 35% నుండి 40% మాత్రమే పెన్షన్ లు పంపిణీ చేశారని సమాచారం ఏది ఏమైన పండగ పూట పెన్షన్ దారులకు ఈ ప్రభుత్వం ఇబ్బందులు గురించేసిందని చర్చించుకుంటున్నారు.

### సామినేని ఉదయభాను కి శుభాభినందనలు తెలిపిన

# విజయవాడ నగర జనసేన నాయకులు

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 01 సూర్య న్యూస్** విజయవాడ జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ని శుక్రవారం విజయవాడ



పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 48 వ డివిజన్ కార్పొరేటర్ అత్తులూరి పెదబాబు 51 వ డివిజన్ కార్పొరేటర్ మరిపిల్ల రాజేష్ 53 వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవ్ అప్పాజీ 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు దుర్గారావు మరియు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన సమతం సత్తిబాబు జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కొ ఆర్డినెటర్ బాడిత శంకర్ తో కలిసి విజయవాడలోని వారి స్వగృహము నందు కలిసి జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుగా నియామితులైనందుకు శుభాభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు.

# ఆడపడుచులు ఉచిత గ్యాస్ అందుకోండి

### అక్క చెల్లెమ్మలకు చంద్రన్న సూపర్ సిక్స్ దీపం పథకం

### మహిళల సాధికారిత టిడిపి తోనే సాధ్యం..ఉదయగిరి అభివృద్ధి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తోనే సాధ్యం

### దీపం పథకం ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి

**కలిగిరి నవంబర్ 01 సూర్య న్యూస్** ఆడపడుచులు ఉచిత గ్యాస్ అందుకోండి, అక్క చెల్లెమ్మల కోసం చంద్రన్న సూపర్ సిక్స్ దీపం పథకం ఇంటి ముంగటికి వచ్చిందని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గం కలిగిరి తహశీల్దార్ కార్యాలయము నందు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు దీపం పథకాన్ని మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా మాజీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, కలిగిరి ఎంపీపీ మెట్టుకూరి శిరీషా,మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య ముఖ్య నేతల ఆధ్వర్యంలో దీపం పథకాన్ని ప్రారంభించారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన దీపం పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభించగా, శుక్రవారం పార్టీ నేతలు మరియు అధికారుల సమక్షంలో దీపం పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామరెడ్డి మాట్లాడుతూ, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి యుగపురుషుడు తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు మహిళల సాధికారత, ఆర్థిక పరిపుష్టి, ఆస్తి హక్కు కల్పించారన్నారు. ఇదంతా తెలుగుదేశం హయాంలోనే జరిగిందని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సుమారు 50 లక్షలు



పొదుపు గ్రూపులో ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనన్నారు. ఎన్నికల హామీలో భాగంగా దీపం పథకం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రానికి అత్యధిక నిధులు వస్తున్నాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాయకత్వంలో ఉదయగిరి సిరుల గిరి అవుతుందన్నారు. సేవా భావం కలిగిన ఎమ్మెల్యే ఎంపీ మనకు దొరకడం అదృష్టం అన్నారు. సొంత నిధులను వెచ్చించి అన్నా క్యాంటీన్ తో పేదల ఆకలి తీరుస్తున్నారన్నారు. అదేవిధంగా ఎంతోమంది అభాగ్యులను ఆదుకోవడం తోపాటు పెళ్లి కానుక పేరుతో పేదలకు పెళ్లికానుకలు అందజేస్తూ, అవినీతి రహిత పాలన అందిస్తున్న మన నేత ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని కొనియాడారు. ముందుగా పింఛన్లను పంపిణీ చేశారు. నాలుగు వేల పింఛన్ అందించడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దుత్తలూరు మండల కన్వీనర్ పీ వీ వెంకటరత్నం, సీతారాంపురం మండల కన్వీనర్ కప్పు ప్రభాకర్, వరికుంటపాడు మండల కన్వీనర్ చంద్ర, మధుసూదన్ రావు, బొల్లినేని రామారావు, చీమల తాతయ్య, వంటేరు జై చంద్రారెడ్డి, జలదంకి మండల కన్వీనర్ మధు మోహన్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు, జనసేన మండల అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ, తహశీల్దార్ చొప్ప రవీంద్రబాబు, ఎంపీడీవో ప్రత్యూష, తెలు గుదేశం, బిజెపి, జనసేన నాయకులు తదితరులు ఉన్నారు.

### కుష్టు వ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు

# అవగాహన కల్పించిన అధికారులు

**యాడికి నవంబర్ 01సూర్య న్యూస్** మండలంలోని కోన ఉప్పలపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శుక్రవారం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా



విద్యార్థులకు లెప్రసీ పైన అవగాహన కల్పించడం జరిగింది.చర్మంపై స్పర్శ లేని మచ్చలు మందమైనా మెరిసే జిడ్డుగల చర్మం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడం కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చేతి వేళ్ళు కాలు వేళ్ళు వంకర తిరిగి అంగవైకల్యం రావడము ఇలాంటి లక్షణాలుంటే మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులను పరీక్షించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ రామచంద్ర సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు , ఏస్తేరు రాణి ఆశా కార్యకర్త మరియు హై స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

### ప్రభుత్వ ఆసుపత్రిని అకస్మిక

# తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్

**రాయదుర్గం నవంబర్ 01సూర్య న్యూస్** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించిన డి సి హెచ్ ఎస్ రవి పాల్. అనంతరం హాస్పిటల్స్



సిబ్బంది అటనేన్స్ ను పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచనలు ఇచ్చారు.రోగుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకొని తగు జాగ్రత్తలు తీసుకొని వైద్యం చేకూర్చాలన్నారు.ఆసుపత్రిలో డాక్టర్స్ కొరత ఉండడంతో మినిస్టర్ సత్య కుమార్ యాదవ్ కలిసి హాస్పిటల్కు డాక్టర్స్ ను తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. రాయదుర్గం వెనుకబడిన ప్రాంతం కావడంతో ఎక్కువగా పేద ప్రజలు హాస్పిటల్ కి వస్తుంటారని వారికి మెరుగైన చికిత్స చేసి పంపాలన్నారు.ప్రతి మందు కూడా ఆస్పత్రిలోనే ఇవ్వాలన్నారు.అనంతరం రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కలిసి డి సి హెచ్ ఎస్ సన్మానించారు.డాక్టర్స్ కొలత తీర్చాలని ఎమ్మెల్యేను విన్నవించారు.డిసెంబర్ నెల ఆఖరిలోగా డాక్టర్ కొరత లేకుండా కమిషనర్ తో చర్చిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

# దీపం పథకంతో మహిళలకు ప్రయోజనం

### ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం నవంబర్01 సూర్య న్యూస్:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి వాటిని నెరవేర్చడమే తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం లక్ష్యం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెం శ్రీ కృష్ణదేవరాయ కళ్యాణ





మండపంలో ఏర్పాటు చేసిన దీపం పథకం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,ఆర్డీఓ శ్రీకర్,ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణ రెడ్డి, చిలువూరి సతీష్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ గతంలో కట్టెల పొయ్యి మీద వంటలు చేస్తుంటే ఆ పొగ వల్ల ఏ ఆడపడుచు కంట కన్నీరు రాకూడదనే నాటి చంద్రబాబు ఆలోచన దీపం పథకం ఆలోచన అని,ప్రతి పేదింటి ఆడబిడ్డ దీపం పథకం గ్యాస్ కనెక్షన్ తో నాడు కష్టాల నుండి విముక్తులయ్యారని గుర్తు చేశారు.మరలా మన ఆడపడుచులకు గ్యాస్ సిలిండర్ విషయంలో చేదోడుగా ఉండాలని నిర్ణయించి ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు గారు,పవన్ కళ్యాణ్ గారు తీసుకున్న నిర్ణయం మహిళల ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆడపడుచుల కళ్ళల్లో ఆనందం కోసం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో మూడవది ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలుకు కూటమి ప్రభుత్వం నేడు శ్రీకారం చుట్టిందని తెలిపారు.ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి 2,684 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందిి%మొదటి విడతగా 894 కోట్ల రూపాయలు గ్యాస్ కంపెనీలకు చెల్లించిందని,గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్న ఖాతాదారులకు సంబంధిత కంపెనీలు ఇంటికి వచ్చి సిలిండర్ లను పంపిణీ చేస్తారని వివరించారు.లబ్ధిదారులు డబ్బులు చెల్లిస్తే 48 గంటలలో తిరిగి డబ్బులు మీ బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని పేర్కొన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పిన మాట నిలబెట్టుకున్న చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి ప్రజలకు మాపై ఉన్న నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నెరవేర్చి తీరుతుందని ఈ సందర్భంగా సత్యానందరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభి రామయ్య,పాలూరి సత్యానందం,కంఠంశెట్టి శ్రీనివాస్,నందం సత్యనారాయణ,కాస సాగర్,దునేపూడి దుర్గ,తోట స్వామి,మెర్ల గోపాల స్వామి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ

### దీపం పథకాన్ని ప్రారంభించిన మండల ఇన్చార్జి ఈశ్వర్

**పామిడి నవంబర్ 01 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే ప్రజల కోసం సంవత్సరానికి ఉచిత మూడు సిలిండర్ దీపం పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు అందులో భాగంగానే రాష్ట్రం అప్పుల్లో ఉన్న రాష్ట్ర ప్రజల కోసం ఏమాత్రం వెనకాడకుండా దీపం పథకాన్ని ప్రారంభించడం జరిగింది అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు పామిడి మండల ఇన్చార్జి ఈశ్వర్ చేతుల మీదుగా పామిడి ఇండియన్ గ్యాస్ కార్యాలయము దగ్గర దీపం పథకాన్ని ప్రారంభించారు అనంతరం మండల ఇన్చార్జి ఈశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఎక్కడ కూడా అవినీతికి తావు లేకుండా ప్రతి ఒక్క కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇస్తామని చెప్పారు మీరు ఎవరు ఏమాత్రం ఆలోచన చేయకండి ప్రతి మూడు నెలలకు ఒకసారి దీపం



పథకం ద్వారా ఫ్రీగా బుక్ చేసుకోవచ్చు ఎవరు ఈరోజే లాస్ట్ అనుకోకండి ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ పథకం వర్తిస్తుంది రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేస్తామని చెప్పిన ఘనత ఎన్డీఏ కూటమి అభ్యర్థులకే చెల్లన్నారు ఏది ఏమైనా రాష్ట్రంలో ప్రజలకు మంచి చేయాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకొని పల్లె గ్రామాల్లో పచ్చని వాతావరణ ఉండేటట్లు పల్లె పల్లె కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన గత కొద్ది రోజులకే మరలా దీపం పథకాన్ని ప్రారంభించడం రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాంగా ఉండటానికే ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పరిపాలన ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీధర్ మూర్తి ,ఎంపీడీవో తేజోశ్నా ,పంచాయతీ ఈవో గోపాల్, తెదేపా నాయకులు ఆర్ఆర్ రమేష్, కత్రిమల ప్రభాకర్ చౌదరి , జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ధనుంజయ ,బిజెపి నాయకురాలు లక్ష్మీదేవి ,ఓబులాపురం వెంకటేష్ ,వడ్డే ఆనందు ,సుదర్శన్, రాజేష్ నాయక్ ,హమాలి గోపాల్ ,రంగస్వామి ,పాలెం ఆదినారాయణ, శేఖర్, ఆనంద్ ,దేవరపల్లి దాసు ,రంగస్వామి యాదవ్ ,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

దీపం 2 - ఉచిత గ్యాస్ పంపిణీ పథకం క్రింద

# గ్యాస్ సిలిండర్లు

**గుత్తి నవంబర్ 01 సూర్య న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ప్రకటించిన సూపర్ 6 పథకాలలో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ



కార్యక్రమం దీపావళి రోజున ప్రారంభమైంది. ఈ పథకంలో భాగంగా గుంతకల్ నియోజక వర్గం, గుత్తి పట్టణంలోని భారత్ గ్యాస్ గోడౌన్ వద్ద అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ మరియు గుత్తి మండల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ లబ్దిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మిగిలిన సూపర్ 6 హామీలు కూడా అతి త్వరలో ఒక్కొక్కటి అమలు చేస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్టీయార్ భరోసా పెన్షన్లు 4 వేల రూపాయలకు ఒకేసారి పెంచి ఇప్పటికే గత 4 నెలలుగా అందజేస్తున్నారని, అదేవిధంగా చెప్పిన మాట ప్రకారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేర్చుకుంటూ వస్తున్నారని ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పటిస్తున్నారని దీనిని గమనించి ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త చంద్రబాబు నాయుడు అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బర్ బాషా,ఎమ్మార్వో ఓబులేసు, ఎం.కె.చౌదరి, టైలర్ భాష మరియు గుత్తి మండల తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప సిద్ధి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో

# దీపావళి వేడుకలు

**గుంతకల్లు నవంబర్ 01 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది.అనంతరం శంకు చక్ర





నామాలు ఆకారంలో దీపాలు వెలిగించడం జరిగింది. పూజా కార్యక్రమంలో సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ ఫౌండర్ దంపతులు డాక్టర్ పత్తి హిమబిందు మరియు డాక్టర్ వెంకటేశ్వర్లు వీరు కుటుంబ సమేతంగా గుంటకల్లు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు భాస్కర రంగయ్య దంపతులు పాల్గొనడం జరిగినది. భాస్కర్ రంగయ్య మాట్లాడుతూ దీపావళి పండగ రోజున శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వార్లను దర్శించుకోవడం చాలా మనశ్శాంతిగా ప్రశాంతతో ఆధ్యాత్మికంగా ఉందని ఇక్కడ స్వామి అమ్మవారి నిజస్వరూపమే కనిపిస్తుంది జరిగే రోజుల్లో ఈ దేవస్థానంలో అద్భుతాలు జరుగుతాయి, మహా క్షేత్రం అవుతున్నది భక్తులందరూ దర్శించి స్వామి అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని కోరారు.డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రాలలో లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం ఒకటి అవుతుందని లోపల ఉన్న మూలవిరాట్లను చూస్తే నిజంగా స్వామి అమ్మవారు సాక్షాత్తు మహావిష్ణు మహాలక్ష్మి సూచనట్లుగా ఉంటుందని చాలా ఆనందానికి లోన అవుతామని మరి మరి స్వామివారిని దర్శనం చేయాలనిపిస్తుంది అన్నారు.

# చెంగాళమ్మకు వేమిరెడ్డి దంపతుల భారీ విరాళ

నిత్యాన్నదానానికి 5 లక్షలు...అమ్మవారి ఆలయాభివృద్ధికి 7 లక్షలు



**నెల్లూరు నవంబర్ 01 సూర్య న్యూస్** దైవ ప్రసన్నతకై కొట్లాది రూపాయలు వెచ్చించే వేమిరెడ్డి దంపతులు సూళ్ళురుపేటలో కొలువై వున్న చెంగాళమ్మ అమ్మవారి ఆలయానికి 12 లక్షల రూపాయల విరాళం యిచ్చారు.చెంగాళమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆలయ ఇ ఒ ప్రసన్న లక్ష్మి గారికి 12 లక్షల చెక్కును అందించారు. అందులో 5 లక్షలు ఆలయానికి వచ్చే భక్తుల నిత్యాన్నదానానికి మరో 7 లక్షలు ఆలయ అభివృద్ధికి వినియోగించాలని కోరారు.

# రాధాకృష్ణ మాస్టర్‌కి సత్కారం

**తాళ్లపూడి నవంబర్ 01 సూర్య న్యూస్:** పూర్వ విద్యార్థులచే రాధాకృష్ణ మాస్టారికి సత్కారం నిర్వహించారు వారంతా వివిధ రంగాల్లో మరియు ఉద్యోగాలలో రాణిస్తున్న



వారు నలభై ఏళ్ళక్రితం ఇంటర్ చదివిన వారందరూ ఒక చోట కలవడం వల్ల అప్పట్లో వారికి కామర్స్ ట్యూషన్ చెప్పిన పరస రాధాకృష్ణ మాస్టారిని కూడా ఆహ్వానించి ఆనాటి అనుభవాలను పంచుకున్నారు వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1984-85 విద్య సంవత్సరంలో ఇంటర్ చదివిన విద్యార్థులు 40 ఏళ్ల తరువాత కళాశాలలో కలిసారు ఈ సందర్భంగా వారికి కామర్స్ ట్యూషన్ చెప్పిన పరస రాధాకృష్ణ మాస్టారికి సత్కారం చేసారు ఆ రోజుల్లో కామర్స్ సబ్జక్ట్ లో 92 శాతం మార్కులు సాధించి తనకి కాలేజీ ఫస్టు వచ్చేలా బోధన చేసారని కొలుకుల వేంకటేశ్వర రావు పేర్కొన్నారు దాదాపు ఇరవై సంవత్సరాలు ఎంతోమందికి కామర్స్ కోచింగ్ ఇచ్చిన రాధాకృష్ణ మాస్టారు అందించిన సేవలను నామన సూర్య ప్రకాశ్ ,బుద్దాల ప్రసాద్,నెక్కంటి వేంకటేశ్వర రావు, వెంకట లక్ష్మీ ,జయ లలిత తదితరులు ప్రశంసించారు పురిఘళ్ల రఘువీర శాస్త్రి స్వాగతం పలికారు తనదగ్గర చదువుకున్న విద్యార్థుల్లో ఎక్కువమంది దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో రాణిస్తున్నందుకు సంతోషంగా ఉందని పరస రాధాకృష్ణ పేర్కొన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు..!

# యురేనియం తవ్వకాలను అడ్డుకుంటాం

తెదేపా మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, మండల సీనియర్ నాయకుడు కప్పట్రాళ్ల మల్లికార్జున

**దేవనకొండ నవంబర్ 01 సూర్య న్యూస్:** యురేనియం తవ్వకాల వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య బారిన పడి పంట పొలాలు నష్టపో యేటువంటి ఆవశ్యకత ఏర్పడుతుంది. అదేవిధంగా పంట పొలాల్లో నీరు ఇంకిపోయి భూమిలో సారం లేకుండా పండేటువంటి అవకాశం ఉండదు యోని యం తవ్వకం దాదాపుగా వెయ్యి అడుగులు 900 అడుగులపాటు భూమి లోపలికి వేయడం వలన 12 క్యాలరీలు వ్యర్థ పదార్థం బయటికి వెదజల్లి దాదాపుగా 35 కిలోమీటర్ల మేరకు వెళ్లేటువంటి ఆవశ్యతగా ఏర్పడుతుంది. మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ లో యురేనియం బోర్ల తవ్వకాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను వెనక్కి తీసుకోని ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగే యురేనియం తవ్వకాల నిలుపదల కోసం, పోరాడతామని జేఏసీ కమిటీ సభ్యులు టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, బొజ్జమ్మ, రామచంద్ర నాయుడు, మల్లేపల్లి రంగడు, వెంకట స్వామి గౌడ్, సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ లోని కౌలుట్ల స్వామి దేవాలయం






ఆవరణలో కప్పట్రాళ్ల, ఈదుల దేవరబండ, నెల్లిబండ, కోటకొండ దుప్పనగుర్తి, జిల్లేడుబుడకల, చెల్లెలచెలిమెల, బండపల్లి బంటుపల్లి, బేతపల్లి గ్రామాల ప్రజల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు పార్టీలకతీతంగా యురేనియం తవ్వకాల వ్యతిరేక జేఏసీ కమిటీ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో 68 బోర్ల తవ్వకాలకు అనుమతి ఇచ్చిందని పార్టీలకతీతంగా అందరూ కలిసికట్టుతో పోరాడుదాం అని తెలిపారు. యురేనియం తవ్వకాల వల్ల భారీగా నష్టం వాటిల్లుతుందని, ఫారెస్ట్ చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అనారోగ్య బారిన పడతారని, పచ్చని పొలాలు బీడువారి పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తవ్వకాలు ఆపకపోతే ఆందోళన, ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని, అవసరమైతే ప్రాణ త్యాగానికి కూడా సిద్ధమన్నారు.ఉమ్మడి కర్నూలు జిల్లా పార్లమెంటు సభ్యులు బస్తీపాటి నాగరాజు, బైరెడ్డి శబరి దృష్టికి తీసుకెళ్లి శీతాకాల సమావేశాలలో యురేనియం తవ్వకాల అనుమతుల నిలుపుదలకు మాట్లాడే విధంగా ఒత్తిడి చేద్దామన్నారు. ఈ కార్యక్రమం లో నేలతలమర్రి సర్పంచ్ నాగరాజు గౌడ్, మాజీ సర్పంచ్ గిడ్డయ్య గౌడ్,దివాకర్ నాయుడు, చెల్లెల చెలిమల సర్పంచ్ చిన్నరామప్ప, బేతపల్లి సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, నెల్లిబండ మల్లికార్జున, కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన వివిధ ప్రాంతాలలో పని చేసి ఉద్యోగులు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


పామిడి మండలం అభివృద్ధి దిశకు తీసుకెళ్లడమే

# నా లక్ష్యం : గుమ్మనూరు ఈశ్వర్

గుమ్మనూరు ఈశ్వర్ ను కలిసిన గజారాంపల్లి గ్రామ ప్రజలు

**పామిడి నవంబర్ 01 సూర్య న్యూస్** మండల పరిధిలో ని గజారాంపల్లి గ్రామ అభివృద్ధికి సహకరించినందుకు గుమ్మనూరు ఈశ్వర్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన





ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ సాకే గోవింద గత ప్రభుత్వం పామిడి మండలం గజరం పల్లి గ్రామంలో అభివృద్ధి పనులను ఆపేసి అభివృద్ధిని శూన్యం చేసిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పిన ప్రజలు గత ప్రభుత్వంలో అభివృద్ధిని నోచుకోలేని గ్రామంగా గజరాంపల్లి గ్రామం చిరస్థాయిగా నిలిచిందని అలాగే అభివృద్ధిని ఆపడానికి అడ్డగోడుగా నిలిచిన వైసిపి నీ కనుమరుగు చేసిన గుమ్మనూరు ఫ్యామిలీకి గజరంపల్లి గ్రామ ప్రజలు సాయంగా నిలబడిన గజారాంపల్లి ప్రజలకు అభినందనలు అభివృద్ధి చేసి చూపిస్తాము కార్యకర్తలంతా ఐకమత్యంతో అభివృద్ధి వైపు నడవండి పిలుపునిచ్చిన కుంభమేరి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు పెద్దలు మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్న

# గుమ్మనూరు నారాయణ



**గుత్తి నవంబర్ 01 సూర్య న్యూస్:** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆయన సోదరుడు గుత్తి మండల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ గుత్తి మున్సిపాలిటీ లోని గాంధీ సర్కిల్ మరియు గుత్తి ఆర్ఎస్ లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ్యత్వం తీసుకున్న వారికి ఇన్సూరెన్స్ 5,00,000 ఉంటుందని, కావున ప్రతి ఒక్క తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులు వినియోగించుకోవాలని గుమ్మనూరు నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు ఎం.కే చౌదరి మరియు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

నిరుపేదలకు ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా

# కూటమి ప్రభుత్వం

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఆత్రేయపురం నవంబర్01 సూర్య న్యూస్:** ఇచ్చిన మాటకు కట్టుబడి పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తూ 2000 పెన్షన్ నుండి 4000, వికలాంగులకు 6000 పింఛన్లె





లుగుదేశం, జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన నాటి నుండి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వెయ్యి రూపాయలు పెంచి నాలుగు వేల రూపాయల పింఛను సొమ్మును అందిస్తున్న ఘనత నారా చంద్రబాబు నాయుడుదే అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు అన్నారు.చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి పరుగులు పెడుతున్నాయని చెప్పారు. కొత్తపేట మండలం వాడపాలెం, రావుల పాలెం మండలం లక్ష్మీపోలవరం గ్రామం, ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామాలలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో ఆలమూరు మండలలో 10 వేల 971 మందికి లబ్ధిదారులకు 4 కోట్ల 68 లక్షల 83 వేల రూపాయల సొమ్మును ప్రభుత్వం పంపిణీ చేసినట్లు తెలిపారు.అలాగే ఆత్రేయపురం మండలంలో 9 వేల 6 వందల 37 మంది లబ్ధిదారులకు 3 కోట్ల 93 వేల 24 వేల రూపాయల నగదును మరియు కొత్తపేట మండలంలో 10 వేల 428 మంది లబ్ధిదారులకు 4 కోట్ల 43 లక్షల 95 వేల రూపాయల నగదును,రావులపాలెం మండలానికి సంబంధించి 11 వేల 865 మందికి 5 కోట్ల 3 లక్షల 31 వేల 5 వందల రూపాయల నగదును ప్రభుత్వం పంపిణీ చేసిందని వివరించారు.మొత్తంగా 42 వేల 901 వేల మందికి 18 కోట్ల 09 లక్షల 33 వేల 500 రూపాయల సొమ్మును పింఛనుదారులకు అందించామని సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, రాత్రిపూరం మండలం అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్, ర్యాలీ గ్రామ టిడిపి అధ్యక్షులు మెర్ల నాగేశ్వరావు, కొత్తపేట మార్కెట్ మాజీ చైర్మన్ గ్రామ పెద్దలు మద్దూరు సుబ్బారావు, మన ఎంపీడీవో వెంకట రామన్, వారి గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణచార్యులు,కాసా సాగర్, వైట్ల రవి ప్రసాద్, అత్తిలి వెంకటేశ్వర రావు, పెండెం వెంకన్న, గుమ్మడి ఆనందరాజు, పాలింగి రవిచంద్ర, బందెల గుర్రయ్య, మెర్ల లక్ష్మిపాతి, దోమేటి శ్రీనివాస్, కూనపరెడ్డి సత్తిపాండు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలు ముఖ్యమే..

ప్రముఖ న్యాయవాది జి. శ్రీధర్ రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్ నవంబర్ 01సూర్య న్యూస్ :** చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ప్రముఖ న్యాయవాది జి. శ్రీధర్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి సీనియర్ పురుషుల విభాగంలో నిర్వహించిన షూటింగ్ బాల్ పోటీల కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ న్యాయవాది జి.శ్రీధర్ రెడ్డి క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ చదువుతోపాటు క్రీడలకు కూడా సమయం కేటాయించాలని నిత్యం క్రీడలు సాధన చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి ఉత్సాహం పెరుగుతుందన్నారు. క్రీడా ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. జిల్లాలో మరియు రాష్ట్రంలో షూటింగ్ బాల్ క్రీడను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న పరుశ రాముడిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా సీనియర్ పురుషుల షూటింగ్ బాల్ పోటీలలో విజేతగా డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల (చిన్న టేకూరు), ద్వితీయ స్థానంలో ఆదర్శ జూనియర్ కళాశాల ( కర్నూలు) తృతీయ స్థానంలో డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర విద్యాలయం (సి.బెళగల్) జట్లు నిలిచాయని జిల్లా షూటింగ్ బాల్ కార్యదర్శి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. రామాంజనేయులు , ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు, జిల్లా యోగ సంఘం కార్యదర్శి ప్రభాకర్ , ప్రవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న సుంకన్న, జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, కిరణ్ కుమార్ , సుభాన్ భాష, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లికార్జున ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన
# బీటెక్ విద్యార్థిని చందన

**గుంటూరు నవంబర్ 01సూర్య న్యూస్** విద్యానగర్ కు చెందిన పోతుగుంట్ల చందన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి రికార్డు సృష్టించారు. నగరానికి చెందిన పోతుగుంట్ల



అనిల్, ధనలక్ష్మి దంపతుల కుమార్తె చందన అక్టోబర్ 20వ తేదిన ఎవరెస్ట్ పర్వతాన్ని ఎక్కిన ఫోటోలను కుటుంబ సభ్యులు మరియు మిత్రులతో పంచు కున్నారు. అమరావతిలోని ఎస్ ఆర్ ఎం యూనివర్శిటిలో బీటెక్ మూడవ సంవత్సరం చదువు తున్న చందన ,సిద్ధార్థ త్రిపాఠి ఆధ్వర్యంలో 18 మంది విద్యార్థుల బృందం అక్టోబర్ 11న గన్నవరం నుండి బయలుదేరి వెళ్లారు. హిమాలయ ఎవరెస్ట్ శిఖర బేస్ క్యాంప్ ను అధిరోహించి చందన బృందం రికార్డు నెలకొల్పింది. హిమాలయాన్ని అధిరోహించిన దేశంలోని తొలి ప్రైవేట్ కళాశాల విద్యార్థుల బృందం ఇదేనని నిర్వాహకులు వెల్లడించారు. పట్టణానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక
# తనిఖీ నిర్వహించిన డి.ఇ.ఓ చంద్రకళ

**ఎడ్లపాడు నవంబర్ 01సూర్య న్యూస్** మండల పరిధిలోని జెడ్ పి హెచ్ ఎస్ ఎడ్లపాడు ను శుక్రవారం నాడు జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ ఆకస్మికంగా



సందర్శించారు. ఈసందర్భంగా అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా ఆరవ తరగతి విద్యార్థులచే హిందీ పాఠ్య పుస్తకము లోని పదాలను చదివించారు. 8 వ తరగతి విద్యార్థులచే సాంఘిక శాస్త్ర పాఠ్య పుస్తకం చదివించారు. ఉపాధ్యాయులు అందరు విద్యార్థులచే మూడు భాషలలో తమ గురించి సొంతంగా వ్యక్తపరిచే విధంగా పరిచయం చేసుకునే విధంగా విద్యార్థులు ఉండాలని ఆ విధంగా తయారు చేయాలని అసెంబ్లీలో ఆ ప్రయత్నం చేయమని భాష ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా సూచించారు. బడికి హాజరు కాని డ్రాప్అవుట్స్ గా ఉన్న ముగ్గురు విద్యార్థుల ఇంటికి వెళ్లి పరిశీలించడం జరిగింది. వారు స్థానిక చెప్పుల దుకాణంలో పనిచేస్తున్నారని తెలుసుకొని అక్కడికి వెళ్లి వారితో మాట్లాడి బడిలో చేరమని సూచించారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల ఆన్లైన్ అటెండెన్స్ ఖచ్చితంగా సమయానుసారంగా నమోదు చేయమని తెలియజేశారు.

## కార్తీక మాసం స్నానం ఆచరించే భక్తులు నదీ తీర ప్రాంతాల దగ్గర
# అప్రమత్తంగా ఉండాలి

**భక్తులు ఒంటరిగా వెళ్ళకూడదు**

**దొంగల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్**


**కర్నూలు నవంబర్ 01సూర్య న్యూస్** కార్తీక మాసం పురస్కరించుకొని తెల్లవారుజాము నుండే పొగమంచు లో శైవ ఆలయాలకు, నదీ తీర ప్రాంతాలు, అతి వేగంగా ప్రవహించే



కాలువలు, వంకలు లోతుగా ఉన్న చెరువులలో కార్తీక పుణ్య స్నానాలు ఆచరించడానికి వెళ్ళే భక్తులు తమ వెంట చిన్న పిల్లలు, వృద్దులు, మహిళలను తీసుకొని వెళ్లినట్లయితే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పలు సూచనలు, జాగ్రత్తలు తెలియజేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు నదీ స్నానాలు ఆచరించడానికి కర్నూలులో కార్తీక దీపాలు వదిలే కర్నూలు వినాయక్ ఘాట్, ఓర్వకల్ – శ్రీ కాల్వబుగ్గ రామేశ్వరం శివాలయం , శ్రీ బ్రహ్మగుండేశ్వరం శివాలయం వెల్దుర్తి పి.ఎస్, నందవరం పియస్ పరిధిలోని గురజాల గ్రామం శివాలయం, తుంగభద్ర నదీ తీర ప్రాంతాల దగ్గర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. కర్నూలు పట్టణంలోని వినాయక ఘాట్‌లో కార్తీక దీపోత్సవ వేడుకల సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుం టున్నాము. ముఖ్యంగా మహిళలు కె.సి. కెనాల్ లో నీటిలో దీపాలు వదిలివేస్తారు.కెసి కెనాల్‌కు ఇరువైపులా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. నదీ తీర ప్రాంతాలకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తున్నాము. స్నానాలు ఆచరించడానికి వచ్చే ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ నదీ స్నానాలు ఆచరించి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్ప ప్రజలకు సూచించారు.పోలీసు వారు సూచించే నిబంధనలు భక్తుల రక్షణ, భద్రత కొరకేనని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలన్నారు. పుణ్య స్థానాలు ఆచరించడానికి వచ్చే భక్తులు వారి కుటుంబ సభ్యులతో నది తీర ప్రాంతాలలో ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

# అమరజీవికి కాకాణి ఘన నివాళి

**నెల్లూరు నవంబర్ 01సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారికి ఘన



నివాళులర్పించిన మాజీ మంత్రి వర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం, తన ప్రాణాన్ని త్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు కి ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నాడు, ఆయన సేవలను, త్యాగాన్ని గుర్తుచేసుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేసిన కాకాణి.ఆర్య వైశ్యులు, తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజలు సుదీర్ఘకాలంగా పోరాటాలు చేస్తూ, నెల్లూరు జిల్లాను శ్రీ పొట్టి శ్రీరాములు గారి పేరిట నామకరణం చేయాలన్న వారి ఆశయాన్ని నెరవేర్చి, నెల్లూరు జిల్లాకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేసిన వ్యక్తి, నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.యస్.రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేసిన కాకాణి.ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తన 5 సంవత్సరాల పరిపాలనలో ప్రతి సంవత్సరం నవంబర్ 1వ తేదీ నాడు, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు సంస్మరణ సభలు నిర్వహించడంతో పాటు, ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

# చిన్న గొట్టి గల్లులో ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

## :తాసిల్దార్ జనార్దన్ రాజు

**చిన్న గొట్టిగల్లు నవంబర్ 01 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమాన్ని చిన్నగొట్టిగల్ మండల తాసిల్దార్ జనార్దన్ రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత సిలిండర్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకానికి ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. అంతేకాకుండా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు పథకానికి రాష్ట్ర ప్రజలకు పంపిణీ చేస్తుందన్నారు. అంతేకాకుండా లబ్దదారులకు దీపం కు పథకంతో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు అంతేకాకుండా ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్ని కల్పించి గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటలలో లబ్దదారులకు సిలిండర్ వేచించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానున్నదని అంతేకాకుండా నవంబర్ డిసెంబర్ జనవరి ఫిబ్రవరి మార్చి



నెలలకు మొదటి సిలిండర్ బుక్ చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. అంతేకాకుండా రెండో విడత ఏప్రిల్ ఒకటి నుంచి జూలై 30 వరకు మూడో విడత ఆగస్టు ఒకటి నుంచి నవంబర్ 31 వరకు నాలుగో విడత 2025 డిసెంబరు ఒకటి నుంచి 2026 మార్చి 31వ తేదీ వరకు బుకింగ్ చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. కనుక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిన్నగొట్టిగలు తాసిల్దార్ జనార్దన్ రాజు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోగ్యాస్ ఏజెన్సీ డీలర్ రమేష్ ఈవోపీ ఆర్ డి సోమశేఖర్ రెడ్డి పంచాయతీ సెక్రటరీ మదనమోహన్రాజు విఆర్ఓ మస్తాన్ స్వచ్ఛభారత్ గిరి నాయకులు ఎంపీటీసీ విజయ మండల మైనారిటీ నాయకుడు చోటా మస్తాన్ మాజీ మండల కన్వీనర్ రెడ్డప్ప నాయుడు రాజగోపాల్ నాయుడు సురేంద్ర చిట్టి కృష్ణయ్య చంగయ్య హరినాథ్ రెడ్డి ప్రభుత్వ అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర కేసరి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి
# ఘనంగా నివాళులర్పించిన తహశీల్దార్ వై నాగరాజు



**దుత్తలూరు నవంబర్ 01 సూర్య న్యూస్** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా దుత్తలూరు మండల తహశీల్దార్ వై నాగరాజు శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం తెలుగు ప్రజల కోసం 53 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విఆర్వో లు, విఆర్ఎ లు, ఆర్ ఐ మరియు విరెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫీస్ నందు ఆంధ్రరాష్ట్ర
# అవతరణ దినోత్సవ వేడుకలు

**యాడికి నవంబర్ 01 సూర్య న్యూస్** మండల పరిధిలోని రాయల చెరువు గ్రామంలో గల లయన్స్ క్లబ్ ఆఫీసులో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను ఏర్పాటు




చేశారు. ఈ కార్యక్రమంలో అమరజీవి పొట్టి శ్రీరాములు ఫోటోకు నివాళి అర్పించి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ అమరజీవీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణలో కీలక పాత్ర పోషించారు. ఆయన ఆంధ్ర ప్రాంత ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలన్న డిమాండ్‌తో 1952 లో నిరాహార దీక్ష ప్రారంభించారు. తెలుగు ప్రజల హక్కుల కోసం మరియు మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగు ప్రాంతాలను విడదీసి ప్రత్యేక రాష్ట్రంగా చేయాలన్న ఉద్దేశ్యంతో శ్రీరాములు దీక్ష చేపట్టారు.58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన తర్వాత, 1952 డిసెంబరు 15న ఆయన తుదిశ్వాస విడిచారు.ఆయన త్యాగం భారతదేశాన్ని కదిలించింది, దాంతో నాటి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి ఒప్పుకుంది. ఫలితంగా, 1956 నవంబర్ 1 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ జరిగింది అని వివరించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రవికుమార్ రెడ్డి, సత్యనారాయణ, రవిప్రసాద్, రంగయ్య, కుల శేఖర్ నాయుడు, ఇస్మాయిల్, కూచి సూర్యనారాయణ, ప్రసాద్, కాడే లక్ష్మినారాయణ, కత్తి రమేష్, రాము,శేషు మురళి,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ టి సి నూతన బస్సును ప్రారంభించిన
# ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం నవంబర్01 సూర్య న్యూస్:** రావులపాలెం బస్ డిపోలో రోడ్డు రవాణా సంస్థ నూతనంగా ఏర్పాటు చేసిన బస్సును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,జనసేన





ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు ప్రారంభించారు. తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా రవాణాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకు నేందుకు రోడ్డు రవాణా సంస్థపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో కొన్ని నూతన బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చిందని వాటి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.అదే విధంగా ప్రయాణికుల ఇక్కట్లు తీర్చేందుకు రోడ్లపై గుంతలు పూడ్చేందుకు కొత్త కార్యక్రమం ప్రభుత్వం చేపట్టనుందని తెలిపారు.ఇందుకోసం 860 కోట్ల రూపాయలు వ్యయం ఖర్చు పెట్టనున్నట్లు సత్యానందరావు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల పట్టాభి రామయ్య,చిలువూరి సతీష్ రాజు,పాలూరి సత్యానందం, తోట స్వామి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ

**సమితి ఆధ్వర్యంలో కనక దుర్గమ్మ వారి తీర్థ ప్రసాదాలు పంపిణి**

**తూర్పుగోదావరి /గోకవరం నవంబర్ 01 సూర్య న్యూస్:–** ప్రతి శుక్రవారం స్థానిక దేవి చౌక్ శ్రీ కనక దుర్గమ్మ వారి ఆలయంలో 50 కేజీల పులిహోర, డ్రైవర్ కాలనీ శ్రీ కనక దుర్గ అమ్మ వారి ఆలయం, అలాగే గాదేలపాలెం గ్రామంలో వెలిసిన శ్రీ కనక





దుర్గమ్మ అమ్మ వారి ఆలయం, మరియు దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలోని శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో పులిహోర ప్రసాదాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి, అనంతరం భక్తులకు వితరణ చేస్తున్నట్లు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఆయా గ్రామాల భక్తులందరూ అమ్మవారి తీర్థ ప్రసాదాలు తప్పకుండా స్వీకరించాలని కంబాల శ్రీనివాసరావు కోరారు. అమ్మవారి చల్లని ఆశీస్సులతో వారం వారం ఈ కార్యక్రమాలు జరుపుతూనే ఉంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధ రావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ కళ్యాణ్, దేవిచౌక్ సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

## : జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య

**కర్నూలు నవంబర్ 01సూర్య న్యూస్** అమరజీవి పొట్టి శ్రీరాములు గారు చేసిన త్యాగం చిరస్మరణీయమని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని కాపాడిన త్యాగమూర్తి శ్రీ పొట్టి శ్రీరాములు గారని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య కొనియాడారు.శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, బీసీ వెల్ఫేర్ అధికారిని వెంకట లక్ష్మమ్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజలందరికీ ఒక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు.భాష ప్రతిపాదికపైన ఏర్పడిన మొట్టమొదటి రాష్ట్రం మన ఆంధ్ర రాష్ట్రం అన్నారు.ఆంధ్రరాష్ట్రం 1953 అక్టోబరు 1వ తేదిన ఏర్పాటైనప్పటికీ పొట్టి శ్రీరాములు గారి ప్రాణ త్యాగం వల్ల ఏర్పడిన భాషా ప్రయుక్త రాష్ట్రంగా 1956 నవంబరు 1వ తేదిన ఏర్పాటయిందని, ఈ సందర్భంగా వారిని గుర్తుచేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. త్యాగధనుల స్ఫూర్తితో అధికారులు ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదామన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అలాంటి నాయకులను ఈ తరం ఆదర్శంగా తీసుకుని మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ పిలుపు ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుందని కావున అధికారులందరూ అమరజీవి పొట్టి శ్రీరాములు గారిని





స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. 2014 సంవత్సరంలో మరల తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్ విడిపోయి అమరావతి రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం నవంబర్ ఒకటో తారీకున ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ను మనము జరుపుకుంటున్నామని జాయింట్ కలెక్టర్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ఒకప్పుడు మద్రాస్ పరిధిలో ఉన్న మన ఆంధ్ర రాష్ట్రం మనకు ప్రత్యేక రాష్ట్రం కావాలని చాలామంది నాయకులు రాష్ట్ర విభజన కోసం పోరాడారు. ఆ సమయంలోనే అమరజీవి పొట్టి శ్రీరాములు నిరాహార దీక్షను చేపట్టి 58 రోజులు దీక్ష చేసి అమరులయ్యారు. ఆంధ్రులు ఏ కార్యక్రమమైన మొదలు పెడితే సాధించేంత వరకు వదలరని నిరూపించారు. పొట్టి శ్రీరాములు. 1953 అక్టోబరు 1వ తేదిన ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు అయింది. అప్పుడు కర్నూలు రాజధానిగా ఉండి కర్నూలు నగరంలోని పరిపాలన సౌలభ్యం కొరకు అధికారుల నివాసాల కొరకు కర్నూలు నగరంలో ప్రాతిపదికపై ఏ క్యాంప్, బి క్యాంప్, సి క్యాంప్, ఈ విధంగా ఏర్పాటు కూడా చేసుకోవడం జరిగిందన్నారు. 1956 నవంబర్ ఒకటో తారీఖున ఆంధ్ర ప్రదేశ్ విశాలాంధ్రగా ఉండాలని ఉద్దేశంతో తెలంగాణతో కలుపుకొని హైదరాబాదు రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందన్నారు. తెలుగు వారి ప్రయోజనాలను కాపాడాలన్న ఉద్దేశంతో పొట్టి శ్రీరాములు గారు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన గొప్ప మహనీయులు అని కీర్తించారు.తొలుత జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాలలో భాగంగా చిల్డ్రన్స్ పార్కులోని అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, బిసి సంక్షేమ శాఖ అధికారి వెంకట్ లక్ష్మమ్మ, కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 02 నవంబర్, 2024

## సూపర్ సిక్స్ హామీల అమలులో

# మరో ముందడుగు

**ఆత్మకూరులో పండగ వాతావరణంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించిన మంత్రి**

**ఇంటింటికి వెళ్లి గ్యాస్ సిలిండర్లు అందజేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**ఆత్మకూరు నవంబర్ 01సూర్య న్యూస్** గత ప్రభుత్వం చేసిన అప్పుల భారాన్ని మోస్తూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఆత్మకూరు పట్టణం అంబేద్కర్ నగర్లో పండగ వాతావరణంలో దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని మంత్రి ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసిన మంత్రి ఆనం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అమలు చేశారని మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా మరో అడుగు ముందుకేసి మహిళలకు ప్రతి ఏడాది ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించనున్నట్లు మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం మిగిల్చిన 11 లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోస్తూ కూడా కోట్లాది రూపాయల ఖర్చుతో ఉచిత సిలిండర్ల పథకానికి శ్రీకారం చుట్టి మహిళలకు దీపావళి కానుక ప్రకటించిన మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా దీపం-1 పథకాన్ని ప్రవేశపెట్టి మహిళలకు ఉచితంగా గ్యాస్ స్టవ్ లు, సిలిండర్లు అందించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్న మంత్రి, ఇప్పుడు మళ్లీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేయడం పట్ల రాష్ట్రంలోని మహిళలందరి తరపున ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రతి సంవత్సరం మూడు సిలిండర్లు ప్రభుత్వం ఉచితంగా అందిస్తామని, సిలిండర్ బుక్ చేసుకున్న 48 గంటల్లోగా వినియోగదారులు చెల్లించిన డబ్బులు మొత్తం వారి ఖాతాల్లో జమ చేస్తామని మంత్రి చెప్పారు. ఆత్మకూరు పట్టణంలో 23313, జిల్లాలో 406552 మంది వినియోగదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. కోట్లాది రూపాయల ఖర్చును భరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకుని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి తమ ఆశీస్సులు అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. తొలుత గ్యాస్ సిలిండర్ల ఆటోను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవో పావని, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ వెంకటరమణమ్మ, ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.





## 13న శ్రీవారి ఆలయంలో

# కైశికద్వాదశి ఆస్థానం

**తిరుమల నవంబర్ 01సూర్య న్యూస్** నవంబరు 13వ తేదీన కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని టిటిడి ఘనంగా నిర్వహించనుంది. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. చారిత్రక వివరాలలోనికి వెళితే కైశిక ద్వాదశిని ప్రబోధ నోత్సవం అని, ఉత్తానద్వాదశి అని కూడా వ్యవహరిస్తారు. వివిధ గ్రంధాల్లో పేర్కొన్న విధంగా స్థితికారుడైన శ్రీమహావిష్ణువును మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవ హరిస్తారు. శ్రీమహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢ నిద్రలోకి వెళ్ళారు. కైశికద్వా దశినాడు ఆయనను మేల్కొల్పు చేయడం రివాజు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహెూత్సవాన్ని ప్రతిఏటా టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది.



**ప్రాశస్త్యం:-** పురాణాల ప్రకారం శ్రీవైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ స్వామి కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది.

**నంబదువాన్ కథ:-** కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెలుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. అందుకు నంబదువాన్ సమాధానంగా తాను ప్రస్తుతం శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్తానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది.

**సూర్యదయానికి ముందే ఎందుకు:-** 14వ శతాబ్దంలో ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు జరుగుతూ ఉండగా సూర్య కిరణాలు స్వామివారి విగ్రహం మీద పడగానే భాగీ అగ్ని ప్రమాదం జరిగింది. అప్పటి నుండి సూర్యోదయానికి ముందే ఊరేగింపు నిర్వహిస్తున్నారు.

**ఆస్థానం:-** ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా సూర్యోదయానికి ముందే తెల్లవారుఝామున ఆలయ అర్చకులు తిరుమాడ వీధులలో ఊరేగిస్తారు. అనంతరం ఆలయం లోపల ఉదయం 6 నుండి ఉదయం 7.30 గంటల వరకు కైశిక ద్వాదశి ఆస్థానాన్ని పురాణ పారాయణం ద్వారా ఘనంగా నిర్వహిస్తారు. దీనితో సాలకట్ల కైశికద్వాదశి ఉత్సవం పూర్తవుతుంది.

### కొత్తపల్లి అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**తూర్పుగోదావరి /గోకవరం నవంబర్01సూర్య న్యూస్** మండలం లో కొత్తపల్లి గ్రామంలో అక్టోబర్ 31వ తేదీ అర్ధరాత్రి విద్యుత్ సార్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగి గండేపల్లి మంగయ్య మ్మ,, బొజ్జపు లక్ష్మి కి చెందిన తాటాకుల ఇల్లు పూర్తిగా కాలిపోయి రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి వారికి బియ్యం బట్టలు నిత్యవసర వస్తువులు అందించి ఎమ్మార్వో తో మాట్లాడి జరిగిన నష్టాన్ని కలెక్టర్ కు నివేదించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనపరెడ్డి బాబు, అడపా భరత్ బాబు, మంగ రౌతు రామకృష్ణ, దాసరి తమన్న దొర, సర్పంచ్ కాటమ స్వామి, గ్రామ టిడిపి అధ్యక్షులు దిండిరాజు, దివ్యాంగుల అధ్యక్షులు అడబాల సింగరయ్య, పోతా బత్తుల శ్రీను, తోట బాబి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడలో జరగబోయే వాలంటీర్ల ఆవేదన కార్యక్రమాన్ని

# విజయవంతం చేయండి- ఏఐవైఎఫ్


**రాయదుర్గం నవంబర్ 01సూర్య న్యూస్** రాయదుర్గం పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. నవంబర్ 9వ తేదీన విజయవాడలో జరగబోయే వాలంటీర్లు ఆవేదన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రెష్ మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా వాలంటీర్స్ సేవలు కొనసాగాయి 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో వాలంటీర్లు కొనసాగిస్తాం అన్నారు పదివేల రూపాయలకు గౌరవ వేతనం ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చారు. బాబు మాటకు నమ్మిన వాలంటీర్లకు ప్రభుత్వ ఏర్పడి 100 రోజులు గడుస్తున్న నేటికీ వాలంటీర్ల సమస్య పరిష్కారం కోసం చర్చించలేదు అన్నారు. మంత్రివర్గ సమావేశాలు నిర్వహించిన 2 లక్షల 60 వేల మంది వాలంటీర్లు భవిష్యత్తు పై ఒక్క మాట ప్రస్తావించని పక్షంలో వారి వైఖరి వల్ల వాలంటీర్స్ కు ఆందోళన నేల్కొంది అన్నారు వాలంటీర్స్ ఉద్యోగ భద్రతకు ఇప్పటి వరకు చర్యలు కనిపించడం లేదు ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం వాలంటీర్స్ కు 10,000 రూపాయలు గౌరవేతనం చెల్లిస్తామని ఎన్నికల హామీ ప్రకారం బకాయి పడ్డ నాలుగు నెలల గౌరవ వేతనాన్ని తక్షణమే చెల్లించాలని రాజకీయ ఒతిళ్లతో రాజీనామా చేసిన వాలంటీర్లను తిరిగి విధుల్లో కొనసాగించాలి అన్నారు. వారి ఉద్యోగ భద్రత మా బాధ్యత అంటూ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారి ఆవేదనను ప్రభుత్వానికి నవంబర్ 9న విజయవాడలో జరిగే వాలంటీర్ల ఆవేదనను రాష్ట్ర ప్రభుత్వ కీ తెలియజేయాలని అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ గా పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఆంజనేయులు ఏఐవైఎఫ్ నియోజకవర్గ నాయకులు నవీన్, తేజ, విజయ్, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజమండ్రి ఆంధ్ర పేపర్ మిల్స్ లో

# అప్రెంటిస్ శిక్షణ కోసం ధరఖాస్తులు ఆహ్వానం

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 01 సూర్య న్యూస్:** ఐటిఐ లో ఉత్తీర్ణులైన అభ్యర్ధులకు ఆంధ్ర పేపర్ మిల్స్ లిమిటెడ్, రాజమహేంద్రవరం నందు అప్రెంటిస్ శిక్షణ కోసం ఈ నెల 8వ తేదీ ఉదయం 9.00 గంటలకు ప్రభుత్వ ఐటిఐ, రాజమహేంద్రవరం లో రాత పరీక్ష నిర్వహించబడును. ఈ ఎంపిక పరీక్ష నందు వివిధ ట్రేడులలో సుమారు 150 ఖాళీలకు ఎంపిక చేస్తామని, ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ఆర్.ఆర్. క్రిష్ణన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాత పరీక్షలో ఎంపికైన అభ్యర్ధులకు ఏడాది పాటు శిక్షణ ఇస్తారని, ఈ శిక్షణ కాలంలో సుమారు రూ. 8,050/- (ఎనిమిది వేలు యాభై రూపాయలు) స్టయిఫండ్ గా అందిస్తారన్నారు మరియు ఆసక్తి గల అభ్యర్ధులు తమ అప్లికేషన్స్ లను ప్రభుత్వ ఐటిఐ రాజమహేంద్రవరం నందు ఈ నెల 7 వ తేదీ సాయంత్రం 05.00 గం. లోపు రిజిస్ట్రేషన్ చేయించుకొనవలెను. ఈ అప్రెంటిస్ ఎంపిక పరీక్ష కొరకు అభ్యర్ధులు 100% పూర్తి చేసిన అప్రెంటిస్ ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ జిరాక్స్ కాపీ, ఐటిఐ సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీ, పదో తరగతి సర్టిపికెట్ జిరాక్స్ కాపీ, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీలతో ప్రభుత్వ ఐటిఐ, రాజమహేంద్రవరం కు హాజరుకాగలరని ప్రిన్సిపాల్ ఎల్.ఆర్.ఆర్. క్రిష్ణన్, ఆ ప్రకటన లో తెలియజేశారు.




## పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన

# తెలుగుదేశం పార్టీ నేతలు

**చిలకలూరిపేట నవంబర్ 01సూర్య న్యూస్** సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర వ్యాప్తంగా గత 4 నెలల నుండి సచివాలయ సిబ్బంది ద్వారా రికార్డు స్థాయిలో రెండు రోజులలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయించి పేద ప్రజల మన్ననలను అందుకుంటున్న కూటమి ప్రభుత్వ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది. పట్టణంలోని 8 వ వార్డులో పూర్తిగా మంచానికే పరిమితమైన సంఘాల విజయలక్ష్మి కి 15,000 రూపాయల పెన్షన్ ను పార్టీ నేతలు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ %హా.ా%. సుభాని, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమాద్ ఖాన్, కార్యదర్శి మద్దూమాల రవి, వార్డు కౌన్సిలర్ కొత్త కుమారి, వార్డు అధ్యక్షులు గోపిదేసి గంగాధర్, మురకొండ మల్లిబాబు, అజహర్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## చైతన్య పాఠశాలలో ఘనంగా

# ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

**రుద్రవరం నవంబర్ 01సూర్య న్యూస్** మండల కేంద్రం రుద్రవరం లోని శివాలయం వీధిలో ఉన్న చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేడా ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం ప్రాణా లర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ మాట్లాడాడుతు పోట్టి శ్రీరాములు గురించి మరియు అతని జీవిత చరిత్ర విద్యార్థులకు వివరించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసము 58 రోజులు పాటు కఠిననిరాహార దీక్ష చేసి చేసి ప్రాణాలు అర్పించారన్నారు. ఆయన ప్రాణాల త్యాగపళంగా ఆంధ్ర రాష్ట్రము ఏర్పడిందన్నారు. విద్యార్థుల ఇలాంటి త్యాగదనులను మరవకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హుస్సేని, భాగ్యశ్రీ, విజయలక్ష్మి, సౌజన్య, ఖైరునిస్సా బేగం, శశి భాయ్, శ్రావణి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# మా పంట పొలాలను కాపాడండి

**పెడన నవంబర్ 01సూర్య న్యూస్:** పశువులను రోడ్లపైకి వదిలివేయడంతో అవి తిరుగుతూ మా పంట పొలాల్లో కొచ్చి పంట అంతా నాశనం చేసి హాయిగా రోడ్ల పైన పడుకుంటున్నాయని, ఆవులు గేదలు నుండి మా పంటను కాపాడాలని పలువురు రైతులు మున్సిపల్ చైర్పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ కు ,మున్సిపల్ కమిషనర్ ఎం గోపాల్ రావుకు వింత పత్రాలు శనివారం అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలోనే చైర్మన్ ఛాంబర్ లో రైతులతో మాట్లాడారు. చోడు దిక్కులు ,జగపతియేటర్ దగ్గర , బైపాస్ రోడ్డు,చెంచుల కాలనీ వైపు ఉన్న పంట పొలాల్లో ఆవులు గేదెలు పంటను తినేసి నాశనం చేస్తున్నాయని ,వాటిని అదుపు చేయాల్సిన బాధ్యత తీసుకోవాలని రైతుల కోరారు .మున్సిపల్ కమిషనర్ తో పాటు స్థానిక ఎస్సై గంట్ల సత్యనారాయణకు వినతి పత్రాలు అందజేశామని ఎవరు నేటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏం గోపాలరావు మాట్లాడుతూ మెయిన్ రోడ్డు పై చంచరిస్తున్న ఆవులు గేదెలను యజమానులు అదుపు చేసుకునే విధంగా గతంలో చెప్పి ఉన్నామని ,ఇప్పుడు కూడా చెప్తున్నామని ఇప్పటికే కొన్ని ఆవులను బందుల దొడ్డికి పంపించడం జరిగిందన్నారు .యజమానులు 24 గంటల్లోపు సంజాయిషీ చెప్పి వాటిని తీసుకెళ్లాల్సిందిగా యజమానులకు తెలిపారు. .లేనిపక్షంలో గోసాలకు తరలించడం జరుగుతుందన్నారు .ఇకపై రోడ్లు పైన ఆవులు తిరుగుతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్లపైనే ఉండి ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్నాయని ఉదయము ఎంత తోలినా వెళ్లడం పరిస్థితి అండి పగలు రాత్రులు తేడా లేకుండా రోడ్లపైనే ఉంటున్నాయని వాటి యజమానులకు ఎన్నిసార్లు చెప్పినా ఏ చర్యలు తీసుకోకపోవడంతో బందులు దొడ్డికి పంపించడం జరిగిందన్నారు. యజమానులు ఇప్పటికైనా స్పందించి తమ పశువులను తగు జాగ్రత్త తీసుకుని అదుపు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ కటకం ప్రసాద్, ఆరవ వర్డ్ కౌన్సిలర్ బాబులాల్ మున్సిపల్ ఎక్స్ అఫీషియో సభ్యుడు వీరంకి నరసింహారావు, రైతులు రాంబాబు ,శ్రీను, ఖయ్యూం ఇతర రైతులు పాల్గొన్నారు.



# చంద్రబాబుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

**కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి పెన్షన్ల పంపిణీ నే నిదర్శనం...ప్రతి గడపకు సూపర్ సిక్స్ పథకాలు అమలు**

**పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో హిందూపురం ఎంపీ బీకే పార్థసారధి**

**గోరంట్ల నవంబరు 01 సూర్య న్యూస్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ల పంపిణీ నే చిత్తశుద్ధికి నిదర్శనమని హిందూపురం పార్లమెంట్ సభ్యుల బీకే పార్థసారథి పేర్కొన్నారు, పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం లోని మలసముద్రం గ్రామ పంచాయతీ, జక్కసముద్రం, బుదిలివాండ్లపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి పాల్గొన్నారు, అలాగే వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఎన్నికల సమయంలో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ తో పాటు సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్కరికి, ప్రతి గడపకు అందించడం జరుగుతుందన్నారు, ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం లో ఆదర్శ వంతంగా అభివృద్ధి జరుగుతోందన్నారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గోరంట్ల మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, టిడిపి పార్ల మెంటు కార్యదర్శి కొత్తపల్లి దేవా నరసింహప్ప, మాజీ ఎంపీపీ నిమ్మల యువశేఖర్, నీలకంఠ రెడ్డి, వెంకట రంగా రెడ్డి ,నరేంద్ర రాయల్, చిన్న రాయల్, మైనార్టీ నాయకులు ఉమర్ ఖాన్, పసుపులేటి శ్రీనివాసులు, కార్తీక్ యాదవ్, నరేష్, ఈశ్వరయ్య, కమలాకర్ రెడ్డి, కుమార్, రంగయ్య, రాము, నాగవర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, అది రంగప్ప, ఆది నారాయణ, శీనా, ప్రశాంత్, సునీల్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఎంపీ బీకే పార్థసారథి కి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.

